

19 వ వసంతంలోకి ...

సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

సోమవారం 20-10-2025 పేజీలు: 16


# నరవకొండను మింగేస్తున్న రాబందులు

2వ పేజీలో



- అక్రమ వ్యాపారాలకు అడ్డాగా నరవ కొండ ప్రాంతం ?
- మైనింగ్ మాఫియా తో రారాజులు
- పెద్దల సహకారంతో సాగుతున్న మట్టి మాఫియా వ్యవహారం
- విచ్చలవిడిగా మట్టి అక్రమ తరలింపు
- నేతలతో అధికారుల లాలూచీ
- అడ్డగోలు సంపాదన కోసం సిగపాట్లు
- అవినీతి మత్తులో మైనింగ్ శాఖ..!
- ఈ వ్యవహారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని పలువురి వినతి

# సామాన్యుడికి దక్కని దీపావళి

- చుక్కలనంటుతున్న బాణసంచా రేట్లు..
- జీఎస్టీని సాకుగా చూపుతున్న వ్యాపారులు
- తెల్లకాగితాలే రశీదులు
- తయారీ, విక్రయ కేంద్రాల వద్ద కానరాని నిబంధనలు
- పోలీసుల హెచ్చరికలు భేఖాతర్
- సిపి ఆదేశాల పట్టించుకోని వ్యాపారులు
- అధిక రేట్లకు విక్రయాలు
- శివారు ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా అనధికార దుకాణాలు

2 లో



# పార్వతీపురం బస్టాండ్‌లో భారీ పేలుడు

- ★ కొరియర్ పార్సెల్ , సర్వీస్ కేంద్రం వద్ద పేలిన బాణసంచా సామాగ్రి
- ★ అక్రమ రవాణా ద్వారా వచ్చిపడ్డ ప్రమాదం
- ★ భారీ పేలుడు తో అనేకమంది కి తీవ్ర గాయాలు
- ★ క్షతగాత్రుల ఆసుపత్రికి తరలింపు
- ★ ఘటనా స్థలాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ
- ★ క్షతగాత్రులను పరామర్శించిన మన్యం జిల్లా ఎస్పీ





2వ పేజీలో

# యారాడ బీచ్ లో ఇద్దరు గల్లంతు..

- గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు
- కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేత
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హితవు

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

సముద్రంలో స్నానం చేసేందుకు వచ్చినవారికి జాగ్రత్తగా ఉండాలని, సముద్రం మరింత లోపలికి వెళ్లకూడదని పోలీసులు ఎంత హెచ్చరించినప్పటికీ

(తరువాయి 2వ పేజీలో)






# నరవ కొండను మింగేస్తున్న రాబందులు..!!

**(విశాఖ సిటీ, గోపాలపట్నం : మేజర్ న్యూస్)**

దోపిడీ వర్గాలకు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఒకటే. పరిస్థితులను బట్టి, సందర్భాన్ని బట్టి, సమయాన్ని బట్టి ఈ దోపిడి వర్గానికి చెందిన నాయకులు ఊసరవెల్లిలా రంగులు మారుస్తు ఉంటారు.అడ్డుగోలు సంపాదన కోసం పార్టీలు మారుతున్నారు.ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి చేరడం వీరికి ఆనవాయితీగా మారింది!! ప్రభుత్వ ముద్రతో సహజ వనరులను దోచుకోవడం దాని ద్వారా భారీగా లాభపడటం వారికి తెలిసిన విద్య వీరికి తెలిసినట్లు ఇంకా ఎవరికి తెలియదు.తాజాగా విశాఖ జిల్లాలో కూడా దోపిడి వర్గాలకు చెందిన కొందరు రాజకీయ నాయకులు అడ్డగోలు సంపాదనకు తెర లేపారు అక్రమ సంపదే ద్యేయంగా పెట్టుకున్నారు..ప్రతిపక్ష పార్టీ నుంచి అధికారపక్ష పార్టీలో చేరి తమ పనులను ఎంచక్కా చేయించుకుంటున్నారు. రెండు చేతులా సంపాదిస్తున్నారు. విశాఖ జిల్లాలో పెందుర్తి ప్రాంతంలో కూటమి నాయకులమని చెప్పుకుని కొందరు హడావిడి చేయడం కనిపిస్తుంది.ఇటీవల ఈ నియోజకవర్గంలోని కొందరు వైసీపీ నాయకులు జనసేన పార్టీలో చేరారు. వారు గతంలో ఇసుక, మట్టి అమ్మకాల ద్వారా బాగా లాభపడ్డారు.ఇప్పుడు కూడా అవే వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. వీరికి పోటీగా ఇంకెవరైనా వస్తే వారిపై అధికార జులుం ప్రదర్శిస్తున్నారు. వారు ఎవరైనా సరే మట్టి ,ఇసుక తరలిస్తే ఆ వాహనాలను పట్టుకుని కేసులు పెట్టిస్తున్నారు. పోలీస్ స్టేషన్లలో పంచాయతీలు నడుపుతున్నారు. గత వైసిపి పాలనలో మూడు పువ్వులు ఆరు కాయలు అనే చందాన సాగిన వీరి వ్యవహారం కూటమి ప్రభుత్వం రాకతో వారి వ్యాపారానికి గండి పడింది.ప్రభుత్వం నుంచి కేసులు, వేధింపులు ఉంటాయని భావించి, తమ వ్యాపారానికి ఎక్కడ ఆటంకం ఏర్పడి తీవ్ర నష్టం ఏర్పడుతుందని భావించి, తమ వ్యాపార అభివృద్ధి కోసం, అధిక లాభార్జన కోసం పెందుర్తి నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకులు ఆ పార్టీ నుంచి జనసేన పార్టీలోకి చేరడం జరిగింద!! ఇక కూటమి ప్రభుత్వంలో చేరడమే తరువాయి కూటమి పెద్దల అండదండలతో మళ్ళీ తమ వ్యాపారాన్ని ప్రారంభించారు. అడ్డుగోలు సంపాదన మొదలెట్టారు.

**నరవ కొండ ను పిండి చేస్తూ అక్రమ తవ్వకాలు..**

కూటమి నాయకులు కొండ ను పిండి చేస్తూ ఇతర ప్రాంతాలకు అక్రమంగా అమ్ముకుంటున్నారనే ఆరోపణలు వచ్చిపడుతున్నాయి. పెందుర్తి నియోజకవర్గంలో కూటమి నేతల కనుసన్నల్లో ఈ మట్టి మైనింగ్ అక్రమ తవ్వకాలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. కొందరు నేతలు కొండ ను తవ్వించి లారీల్లో మట్టిని తరలిస్తున్నారు. విశాఖపట్నంతో పాటు అనకాపల్లి,నర్సీపట్నం,పలు జిల్లాల్లో అమ్ముకుంటున్నారు.అదే విధంగా కొండలను, ప్రభుత్వ భూములను తవ్వి ఎర్రమట్టిని తర లించుకుపోతున్నారు. రాంబిల్లీలో తూర్పు నౌకాదళం నిర్మిస్తున్న ప్రత్యామ్నాయ స్థావరానికి, భోగాపురంలో నిర్మితమవుతున్న అంతర్జాతీయ విమానాశ్రయానికి మట్టి, ఇసుక పెద్దఎత్తున అవసరం కావడంతో వాటిని సరఫరా చేయడానికి రాజకీయ నాయకులు పోటీ పడుతున్నాట్లు తెలుస్తోంది.

**అక్రమ వ్యాపారానికి వాహనాలకు రాజముద్ర..**

ఇతర ప్రాంతాల నుంచి తమ వాహనాల ద్వారా ఇసుక,మట్టిని అక్రమంగా తీసుకువచ్చి వాటిని భారీ మొత్తంలో అమ్మకాలు చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరూ కూడా ఈ వాహనాలను అడ్డుకునేందుకు వీలు లేదు. ఆ విధంగా గ్రీన్ ఛానల్ పేరట రాజముద్ర వేసి ఈ వాహనాలను తరలిస్తున్నారు.ఈ లారీలు గమ్యస్థానాలకు వెళ్లేటపుడు మధ్యలో ఎవరూ అడ్డగించకుండా ఉండేందుకు అధికారులతోనే ప్రత్యేకంగా 'గ్రీన్ ఛానల్' ఏర్పాటు చేయించుకోవడం విశేషం. ఆ లారీలు ఎక్కడ ఎదురైనా స్థానిక అధికారులు ఎవరూ అడ్డగించకూడదని అనధికార ఆదేశాలు కూడా జారీఅయ్యాయి.

**అధికారుల లాలూచీ..**

బహిరంగంగా జరుగుతున్న ఈ అక్రమ వ్యాపారానికి అధికారులు కూడా వంత పాడటం రాజకీయ నాయకులకు కలిసి వచ్చింది. గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు ఇటువంటి వ్యవహారాలు చేస్తే అప్పటి ప్రతిపక్షంలో ఉన్న టిడిపి, జనసేన పార్టీ నాయకులు విరుచుకుపడ్డారు. వైసీపీ నేతల దురాగతాలను ఎండగట్టారు. తాము అధికారంలోకి వచ్చాక ఇటువంటి అక్రమ వ్యాపారాలను కొనసాగనివ్వమని, ఆ వ్యాపారాలు చేసే నేతలకు అర దండాలు వేయిస్తామని ప్రగల్బాలు పలికారు. ఆ సమయంలో అక్రమ వ్యాపారాలు చేసే వైసీపీ నాయకులు నేడు జనసేన పార్టీలో చేరి కూటమి ప్రభుత్వ పెద్దలుగా చలామణి అవుతూ మళ్లీ తమ అక్రమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. అడ్డుగా ఉన్న అధికారులను లొంగదీసుకుంటున్నారు. వారికి కావలసిన కమిషన్లను ముట్ట చెబుతున్నారు.

అధికారులు లాలూచీ పడటంతో వీరి పని సులభతరమైంది. పెందుర్తి నియోజకవర్గం కేంద్రంగా సాగుతున్న ఈ వ్యవహారంపై కూటమి ప్రభుత్వ పెద్దలు పెద్దగా పట్టించుకోకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ నరవ కొండ పై జరుగుతున్న మైనింగ్ మాఫియా వ్యవహారంపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బాణసంచా తో బాదుడు..!

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

దీపావళి సందర్భంగా నగరంలో బాణసంచా విక్రయాలు ఊపందుకున్నాయి. హెూల్‌సేల్, రిటైల్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. అయితే, వ్యాపారులు జీఎస్టీని సాకుగా చూపి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో టపాసుల ధరలు పేలుతున్నాయి. సామాన్యులకు అందనంత స్థాయిలో తారాజువ్వాల్లా దూసుకుపోతున్నాయి. రూ.2వేలు తీసుకువెళ్లితే తప్ప సామగ్రి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. గత ఏడాది లక్ష్మీబాంబుల కట్ట(10) రూ.200 ఉండగా ఈ ఏడాది రూ.600 పలుకుతోంది.బ్రాండెడ్ క్రాకర్లు విక్రయించడం లేదు. తక్కువ నాణ్యతకు చెందిన రకాలను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కొక్క బాక్సు రూ.400 వరకు పలుకుతోంది. వాస్తవానికి బాణసంచా విక్రయాలకు సంబంధించి లైసెన్స్ నంబర్, టిన్ నంబర్‌తో ఉన్న రశీదుపై బిల్లులు ఇవ్వాలి. కానీ, తెల్ల కాగితంపై బిల్లు రాసి కొనుగోలుదారులకు ఇస్తున్నారు. లైసెన్స్ దుకాణాల ద్వారా సుమారు రూ.50 కోట్ల వరకూ అమ్మకాలు సాగుతాయని అంచనా.ఈ లెక్కన ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం దృష్టిసారించాల్సిన అవసరముంది.

**నిబంధనలకు విరుద్ధంగా షాపులు..**

నగరంలో బాణసంచా విక్రయాలకు లైసెన్స్ ఉన్నవాళ్లే అమ్మకాలు చేయాలి.వీరు తప్ప ఎవరూ అమ్మకాలు సాగించేందుకు వీలులేదు.కానీ,తాత్కాలిక షాపుల పేరిట అధికారులు అనుమతులు మంజూరు చేస్తున్నారు. ఇప్పటికే వందలాది షాపులకు అనుమతులు ఇవ్వడంతో వారు ఏర్పాటు చేసేందుకు సిద్ధపడుతున్నారు. అయితే,జనావాసాల మధ్య, జాతీయ రహదారుల చెంతనే తాత్కాలిక షాపులు ఏర్పాటు చేస్తుండడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

**అక్రమ బాణసంచా దారులకు బెండు తీసిన సీపీ...**

అక్రమ బాణసంచా దారుల పై సీపీ కొరడా ఝుళిపిస్తున్నారు. అనధికార అమ్మకాల పై ఉక్కుపాదం మోపుతున్నారు. పర్మిషన్ల విషయంలో క్షుణ్ణంగా పరిశీలిన కూడా చేస్తున్నారు.బేఖాతర్ చేసిన వాళ్ళ పై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తున్నారు.అనుమతి లేని దుకాణాలను నగరం మొత్తం జల్లెడ పడుతున్నారు.ఇప్పటికే ఏయూ లో అనేక అక్రమ బాణసంచా దుకాణాలను పోలీసులు గుర్తించడం జరిగింది.

**సీపీ ఆదేశాలు భేఖాతర్..**

నగర శివారు ప్రాంతాల్లో యధావిధిగా సీపీ ఆదేశాలను తుంగలోకి తొక్కి రాజకీయ నేతలకి కొందరు ఖాకీలు కొమ్ము కాస్తున్నారు. ఈ కారణంగా ఎక్కడ బడితే అక్కడ ఇష్టంసరం గా బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు.అడిగే నాధుడు లేకపోవడంతో అధిక ధరలతో విచ్చలవిడిగా ప్రజల నుంచి దోపిడీ చేస్తున్నారు. అంతేకాకుండా ఇష్టానుసారంగా దుకాణాలు ఏర్పాటు చేసి ఇబ్బందులకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారివల్ల ప్రమాదాలు పొంచి ఉన్న పోలీసులు పట్టించుకోవడం లేదు.సిటీ పరిధిలో ఎక్కడ కూడా నిబంధనలు పాటించడం లేదు. శివారు ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది.అనధికార అనుమతులు ఇస్తున్న పోలీసులు వ్యవహార వ్యవహార శైలిపై విమర్శలు వస్తున్నాయి.

# యారాడ బీచ్ లో ఇద్దరు గల్లంతు..

**(మొదటి పేజీ తరువాయి)**

కూడా కొందరు యువకులు వారి మాటలు పట్టించుకోకుండా సముద్రం లోపలికి వెళ్లి తమ ప్రాణాల మీదకు తెచ్చుకున్నారు. వారిలో ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. దీంతో గజ ఈతగాళ్లు, అలాగే పోలీసులు సముద్రంలో గల్లంతయిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో యారాడ బీచ్ లో ఈ సంఘటన చోటు చేసుకుంది. గాజువాక కు చెందిన 9 మంది సభ్యులు యారాడ బీచ్ కు సందర్శనకు వచ్చి సముద్రంలో స్నానం చేస్తుండగా, అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోర్టు మెరైన్ పోలీసు సిబ్బంది వారిని గమనించి, ఇక్కడ స్నానం చేయడం ప్రమాదమని హెచ్చరించి, అప్రమత్తం చేసి వారిని ఇంటికి వెళ్ళిపొమ్మని చెప్పగా, వారు మెరైన్ పోలీసు వారి మాటలను పట్టించుకోకుండా, అశ్రద్ధతో, యారాడ బీచ్ పాయింట్ నుంచి సుమారు ఒక కిలోమీటర్ దూరం దూరం వెళ్లి అక్కడ స్నానం చేస్తుండగా, అందులో పాత గాజువాక కైలాస్ నగర్ కి చెందిన పి గణేష్ (17), గాజువాక పెద గంట్యాడకు చెందిన పవన్(27) వీరిద్దరూ సముద్రంలో కెరటాలకు చిక్కుకొని, సముద్రం లోపలకు కొట్టుకుపోయారు. వెంటనే అక్కడ ఉన్న మెరైన్ పోలీసు వారు, జీవీఎంసీ స్విమ్మర్స్ వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సిఐ ఆదేశాల మేరకు నేవీ, కోస్ట్ గార్డ్ వారికి సర్చ్ ఆపరేషన్ నిమిత్తం వారికి ఇంటిమేట్ చేయడం జరిగింది. మెరైన్ పోలీసులు బీచ్ కి వచ్చే ప్రజలకు, ఎంత వారించినా, హెచ్చరించినా ప్రజలు మాట వినటం లేదు. అందువల్లనే వారి అశ్రద్ధ వల్ల ఈ ప్రమాదాలు జరుగుచున్నాయని పోలీసులు చెబుతున్నారు. సముద్ర స్నానంకు వచ్చేవారి అప్రమత్తంగా ఉండాలని అక్కడ సిబ్బంది ప్రజలకు తెలియజేస్తున్నారు.

## పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ లో

# భారీ పేలుడు..!!

**పార్వతీపురం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** నిబంధనలకు విరుద్ధంగా బాణాసంచ సామాగ్రిని కొరియర్లో పంపించడం ప్రమాదానికి కారణమయ్యింది. బాణాసంచా ఉన్న సామాగ్రి కొరియర్ ప్యాకెట్ ఒక్కసారిగా ఆర్టీసీ కాంప్లెక్స్ లో పేలడంతో అక్కడ ఆందోళన పరిస్థితి ఏర్పడింది.ప్రాణ భయంతో అక్కడ ప్రయాణికులు ఒక్కసారిగా పరుగులు తీశారు.ఆ పేలుడు దాటికి అక్కడే ఉన్న కొందరు తీవ్ర గాయాల పాలయ్యారు. వెంటనే క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు.స్పందించిన జిల్లా ఎస్పీ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద జరిగిన తీరును పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా మందు గుండు సామాను పార్సిల్ చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు.. మన్యం జిల్లా,పార్వతీపురం పట్టణం,ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రధాన గేటు వద్ద గల ఏఎన్ఎల్ కొరియర్ పార్సెల్ సర్వీస్ కేంద్రం వద్ద ఆదివారం మద్యాహ్నం హఠాత్తుగా ఓ పార్సెల్లో బాణసంచా సామాగ్రి పేలుడు సంభవించి పెను ప్రమాదం జరిగింది. విజయనగరం నుండి పార్వతీపురం వచ్చే బస్సు లో బాణసంచా సామాగ్రిని పార్సెల్ రూపం లో ఏఎన్ఎల్ కొరియర్ పార్సెల్ సర్వీస్ కు రవాణా చేయడం తో బస్సు పార్వతీపురం చేరుకోగానే, ఎప్పటి క్రమంలో పార్సెల్ సర్వీస్ కేంద్రం వద్ద దింపగానే, హఠాత్తుగా ఓ పార్సెల్లో బాణసంచా సామాగ్రి పేలుడు సంభవించింది. పేలుడు సంభవించచడంతో అక్కడ పనిచేస్తున్న కళాసిలు, సిబ్బంది తీవ్ర గాయాలపాలయ్యారు. జిల్లా ఎస్పీ సమాచారం అందిన వెంటనే పేలుడు సంభవించిన ఘటనా ప్రాంతాన్ని, సబ్ డివిజన్ అధికారి అంకిత సురానతో కలిసి సందర్శించి, ప్రమాదం జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తు జరిపి నిత్యం ప్రజలు ప్రయాణించే బస్సు లో పార్సిల్ సర్వీసు ద్వారా నిషేదిత మందు గుండు సామాగ్రి బుక్ చేసిన వారిని కనిపెట్టి, వారిపై చట్ట ప్రకారం కటిన చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాధవ్ రెడ్డి , జిల్లా ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షత గాత్రులను పరామర్శించి వారి యొక్క ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను సూచించారు.

# ఓట్ చోరీ పై గడప గడపకు కాంగ్రెస్




**-సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టిన కాంగ్రెస్ నాయకులు**

**-బీజేపీ మోసాన్ని ప్రజలకు వివరించిన కాంగ్రెస్ పార్టీ**

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

విశాఖ జిల్లా ఉత్తర నియోజకవర్గంలో ఈ రోజు ఆదివారం జిల్లా అధ్యక్షులు అడ్డాల వెంకట వర్మ రాజు ఆధ్వర్యంలో పలు వార్డుల్లో వార్డు ప్రెసిడెంట్లు కాంగ్రెస్ నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు..ప్రతి గడపకు వెళ్లి బీజేపీ చేస్తున్న మోసాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తూ ఓట్ చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త అడ్డాల వెంకట వర్మ రాజు మాట్లాడుతూ...కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిస్తూ ప్రజాస్వామ్యాన్ని అవమానిస్తూ అమాయక ప్రజల ఓట్లను దోచుకొని వారికి అనుకూలంగా మార్చుకుంటూ ప్రజాస్వామాన్ని ఖూనీ చేస్తూ 3 వ సారి అన్యాయంగా గద్దె నెక్కిందన్నారు. ఓటరు జాబితాలు మార్చేసి ఉన్న పేర్లు తొలిగించి లేనివి సృష్టించి బీజేపీ ఓట్ల దొంగతనానికి పాల్పడింది.దీని వల్ల నిజమైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోకుండా వారికి నచ్చిన నాయకులను ఎన్నుకొనే అవకాశం కోల్పోయారు..ఈ నేపథ్యంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ నాయకత్వంలో ఎన్నికల సంఘాన్ని పలు ఆధారాలతో వివరణ కోరింది.ఓట్ల అవకతవకలపై ప్రజల నుండి మద్దతు కోరుతూ ఊరూర తిరిగి సంతకాల సేకరణ ఉద్యమంగా చేపట్టింది అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త అడ్డాల వెంకట వర్మ రాజు తో పాటు వివిధ వార్డు ప్రెసిడెంట్లు,ఎస్సీ సెల్ నాయకులు,47 వార్డు అధ్యక్షులు,పదిమిని చంద్ర శేఖర్, భరత్,49 వార్డు అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి వంకర ఆనంద కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు

# కోటి సంతకాల సేకరణ విజయవంతం చేద్దాం

**- వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు కనకరాజు**



**ఆరిలోవ, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 10వ వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలు పీపీపీ విధానంలో ప్రయివేటుకు అప్పజెప్పే కార్యక్రమాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ కార్యక్రమం విజయవంతం కొరకు వార్డు కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమాన్ని బూత్ స్థాయి లో బూత్ కన్వీనర్లు ప్రజలలోకి బలంగా తీసుకొని వెళ్లి ప్రైవేటుకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం తెలిపే ఒక శక్తివంతమైన వారధిగా పని చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కె.ఆర్ . పాత్రుడు , జిల్లా కార్యదర్శి బొండా శ్రీనివాస్, జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి రామారావు, తూర్పు నియోజకవర్గ మున్సిపల్ విభాగం అధ్యక్షులు వైదా నారాయణరావు కార్యకర్తలను ఉద్దేశించి వారి విలువైన సలహాలు, సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎడ్యుకేషన్ మాజీ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, తూర్పు నియోజకవర్గ వాలంటీర్ విభాగం అధ్యక్షులు మొల్లి వెంకట రమణ, వార్డు ప్రధాన కార్యదర్శులు కంట్రెడ్డి కన్నబాబు,బీటీ నాయుడు మరియు ఓమ్మి శ్రీను , శారద,మహిళా అధ్యక్షురాలు ఇట్ల వరలక్ష్మి,యువజన అధ్యక్షులు కంటుబోతు తులసీరామ్ , వార్డు ఉపాధ్యక్షులు గంగుల ఆనంద్ మరియు కిలపర్తి గోవిందు,ఎస్టీ విభాగం అధ్యక్షురాలు మడకం కుమారి, మున్సిపల్ విభాగం అధ్యక్షులు చింతా శ్రీను,వాలంటీర్ విభాగం అధ్యక్షులు గోవింద్, సోషల్ మీడియా ఇంచార్జీ రవీంద్ర చౌదరి, మైనార్టీ విభాగం అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ రావుఫ్, దివ్యాంగ విభాగం అధ్యక్షులు ఇటూరి శ్రీనివాస్ , బూత్ ఏజెంట్లు, కార్యనిర్వాహక సభ్యులు పుణ్యవతి , కనక, ముఖ్య నాయకులు చలం, శేఖర్,పోలిరాజు,శ్రీదేవి పలువురు కార్యకర్తలు పార్టీ పాల్గొన్నారు.

# బీచ్ పరిసరాలను పరిశీలించిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

**బీచ్ లో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయనందున ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం**

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**



విశాఖ నగర సముద్ర ప్రాంతంలో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలని ఇప్పటికే పలుమార్లు ఆదేశించినప్పటికీ వాటిని ఏర్పాటు చేయనందున ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అధికారులపై మేయర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్, పర్యవేక్షక ఇంజనీరు సంపత్ కుమార్ , ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ తో కలిసి ఆర్కే బీచ్ పరిసరాలను, పరిశుభ్రతను పరిశీలించారు. ఈ పరిశీలనలో నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ సాగర తీరానికి అధిక సంఖ్యలో సందర్శకులు, విహారయాత్రికులు, ప్రజలు ఎక్కువగా సందర్శిస్తున్నారని, వారాంతరాలలో మరింత సందర్శకులు బీచ్ పరిసరాల్లో విహరిస్తున్నందున రాత్రి పూట ఎక్కువ కాంతివంతమైన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని గత మూడు నెలల క్రితమే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించడమైనదన్నారు. ఇప్పటికీ కూడా విద్యుత్తు లైట్లను మార్పు చేయడం , కొత్తవి ఏర్పాటు చేయడం లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తీసుకోమని ఇప్పటికే చాలాసార్లు ఉన్నతాధికారులకు ఆదేశించడం అయినదని ,అయినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించడంపై మేయర్ మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్కే బీచ్ ఎన్టీఆర్ విగ్రహం నుండి బీచ్ లో చాలా చోట్ల విద్యుత్తు లైట్లు, హైమాస్ట్ లైట్లు వెలగటం లేదని , సందర్శకులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తనకు ఫిర్యాదులు అందుతున్నాయని, ఎందుకు లైట్లను మార్పు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరా తీసి ఎలక్ట్రికల్ ఇంజనీర్లు, సిబ్బంది విధులను సరిగా నిర్వర్తించటం లేదని వారికి నోటీసులను జారీ చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ సంపత్ కుమార్ కు ఆదేశించారు. ఈ విషయమై కమిషనర్ కు లేఖను రాసి తక్షణ చర్యలు చేపట్టాలని సూచిస్తానని మేయర్ తెలిపారు. అనంతరం పారిశుధ్య పనులను పరిశీలించి ఎంతమంది వర్కర్లు బీచ్ తీర ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్నారని శాంట్రీ ఇన్స్పెక్టర్ గోవిందరావును ఆరా తీశారు. బీచ్ లో, బీచ్ తీర పరిసర ప్రాంతాల్లో వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు వాటిని తొలగించి తరలించాలని, బీచ్ ను మరింత సుందరంగా తీర్చిదిద్దే చర్యలను నిత్యం చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి కి , జోనల్ కమిషనర్ శివప్రసాద్ కు మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిటీ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ రవికుమార్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ అన్నమనాయుడు , అసిస్టెంట్ ఇంజనీర్లు,వార్డు ఎమినిటీస్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ మేదస్సు అపరిమిత శక్తి పై అతిథి ఉపన్యాసం



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** గాయత్రీ విద్యా పరిషత్ డిగ్రీ, పీజీ కళాశాలలో మానవ మేదస్సు అపరిమిత శక్తి పై అతిథి ఉపన్యాసం నిర్వహించారు. సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ హ్యూమన్ అండ్ స్పిరిట్యువల్ స్టడీస్, భారతీయ విజ్ఞాన వ్యవస్థ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ సంయుక్తంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ ధనంజయశాస్త్రి మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా, వైజ్ఞానికంగా మానవుల మనస్సుకి ఉండే అపరిమితమైన శక్తిని. ప్రకృతి పరాశక్తిగా అపరిమిత బలసంపత్తితో లోకరక్షణ కు విశ్వశ్రేయస్సును అందించే ఆలోచనను ప్రపంచ మానవళికి విజ్ఞాన రూపంలో అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.యస్. బోస్, డాక్టర్ వి. రాధిక ఇంచార్జి డైరెక్టర్, డి. శేషవర్మ, సంస్కృత విభాగాధిపతి డాక్టర్ వారణాశి వేంకటేశ్వరశర్మ, ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ నుంచి డాక్టర్ జి. లక్ష్మీనారాయణ వివిధ విభాగాల ఆచార్యులు పాల్గొన్నారు

## మహిళలకు చీరలు స్వీట్ బాక్సు పంపిణీ



**ఆనందపురం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం మండలం వెల్లంకి గ్రామ పంచాయతీ లో గల 4 గ్రామాల మహిళలకు ఆదివారం వెల్లంకి సుబ్బిరామిరెడ్డి కళ్యాణ మండపం లో 50సం దాటిన మహిళలకు 600 కి పైగా బికే స్టీల్ కంపెనీ యాజమాన్యం వారు చీరలు మరియు స్వీట్ బాక్సులుదీపావళి సందర్భంగా మహిళలకు కూటమి నాయకులు గ్రామ పెద్దలు చేతులు మీదుగా పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో బిజేపి విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, ఉప సర్పంచ్ కంచరపు శ్రీనివాసరావు, ఎంపిటిసి పడాల అప్పలనాయుడు గ్రామ పెద్దలు కె.దామోదరరావు జనసేన మండల ఉపాధ్యక్షులు బాలు బికే స్టీల్ యాజమాన్యం గ్రామ పెద్దలు మహిళలు,కూటమి నాయకులు యువకులు పాల్గొన్నారు.

## నాట్య మయూరి అవార్డు గెలుపొందిన చెట్ల రజిని రెడ్డి






**భీమునిపట్నం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** స్థానిక తగరపువలస సంగివలస నృత్య ప్రియ డాన్స్ అకాడమీ కి చెందిన చెట్ల.రజిని రెడ్డికి నాట్య మయూరి అవార్డ్ ప్రకటించారు. హైదరాబాద్ లో జరిగిన 18 వ ఆలిండియా డాన్స్ పోటీలలో క్లాసికల్ విభాగంలో రజిని ప్రదర్శించిన అదిగో...అల్లాదిగో అని చేసిన డాన్స్ కు ఈ అవార్డ్ ను ప్రకటించారు. రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల ఇంచార్జి ఏనుగు నరసింహ రెడ్డి చేతులు మీదుగా రజినీ ఈ అవార్డ్ అందుకున్నారు. గత రెండు ఏళ్ళుగా రజినీ అకాడమీ పరంగా అనేకమంది దాన్సర్లను తీర్చిదిద్ది పంపించారు.

## స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# 87వ ఉచిత మెడికల్ క్యాంపు...



**భీమునిపట్నం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 87వ ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపు లో 85మందికి పరీక్షలు నిర్వహించి వారికి ఉచితముగా హోమియో మందులు ఇవ్వడం జరిగిందని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి.జగన్నాథ రావు, టిజె.మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కే. ఎస్. ఎన్ మూర్తి, కె. చంద్ర శేఖర్, కే.వి. భానోజీరావు , కే.శ్రీనివాసరావు,కే. చంద్ర శేఖర్ మరియు ఫౌండేషన్ సభ్యులు వి. రాంబాబు ,వి. శ్రీనివాసరావు, ఎం.శంకర్, వి. తాతాజీ, పి. బాల మాస్టర్, గంధ రాము, ఎన్.కిషోర్, సాయి, వి. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## బాడంగిలో ఎడతెరిపి లేని వర్షం



**బాడంగి, అక్టోబర్ 19 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి బంగాళా ఖాతంలో అల్పపీడనం కారణంగాఅకస్మాత్తుగా ఎడ తెరిపి లేని వర్షం కురిపిస్తుంది ఈ వర్షంతో మొక్కజొన్న, ప్రత్తి పంటలు తీవ్ర ప్రభావం ఎదుర్కొంటున్నాయని స్థానిక రైతులు తెలిపారు. వర్షం ఇంకా కొనసాగితే మరిన్ని నష్టాలు సంభవించే అవకాశముందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## అమ్మవారికి కేజీ వెండి వస్తువుల వితరణ



**చీపురుపల్లి అక్టోబర్ 19 మేజర్ న్యూస్ :** గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారికి పట్టణానికి చెందిన కిల్లంశెట్టి సన్యాసిరావు శోభ దంపతులు ఆదివారం కేజీ వెండి వస్తువులను బహుకరించారు. సుమారు రూ. 1.75 లక్షలు విలువచేసే వెండి గిన్నె, పల్లెం వితరణగా అందజేశారు. వెండి వస్తువులను ఆలయ ఈవో ఎస్ నానాజీ బాబు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజులకు అందజేశారు. కార్యక్రమంలో మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు బలగ రామారావు, వలిరెడ్డి రవీందర్ర నాయుడు, సూరు కుమార్, ఎస్ వి జీ శ్రీనివాసరావు, సూరు వెంకటేష్, ఉరిటి రమణ, పొట్నూరు నర్సింగరావు, గద్దె అనురాగ్ చౌదరి పాల్గొన్నారు.

# భోగాపురానికి పర్యాటక వైభోగం

### – పర్యాటకశాఖా మంత్రి కందుల దుర్గేష్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే మాధవి

**భోగాపురం, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో భోగాపురం అంటేనే ఒక ప్రత్యేకమైన గుర్తింపు. భవిష్యత్తు పరిణామాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం సైతం ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు చేపడుతుంది. భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధికి కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజాం పర్యటనలో భాగంగా విశాఖ నుండి భోగాపురం మీదుగా వెళుతూ భోగాపురం జనసేన కార్యాలయం వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికారు. నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, జనసేన నాయకులు మంత్రిని కలిసి పుష్పగుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భర్త లోకం ప్రసాద్, భోగాపురం, పూసపాటిరేగ మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, జలపారి అప్పుడుదొర, పల్లంట్ల జగదీష్, పల్ల రాంబాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.



## పిడుగు పడి ఆవు మృతి



**తెర్లాం, అక్టోబరు 19, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సింగిరెడ్డి వలస పంచాయితీ మధుర గ్రామం బొంగుపేటలో ఆదివారం సాయంత్రం పిడుగు పడి ఆవు మృతి చెందిన సంఘటన ఇది. గ్రామస్థుల కథనం ప్రకారం ఆదివారం కురిసిన వర్షాలకు పంట పొలాలకు మేపుకు తోలికెల్లిన మరిశ ర్ల ఆదినారాయణ ఆవు పిడుగు పడి మృతిచెందినట్లు బాధితుడు ఒక ప్రకటనలో తమ ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడికక్కడే మరణించిన ఆవు చూసిన బాధితుడు బోరున విలపించాడు. విషయం తెలుసుకున్న గ్రామ సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్ విజియ వి. ఆర్. ఏ.రవికుమార్ సంఘ్టనా స్థలా నికి చేరుకొని పంచనామా నిర్వహించారు. అనంతరం వారు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ప్రభుత్వం నుంచి వచ్చే భీమా సౌకర్యం కోసం ప్రతిపాది స్తామని హామీ ఇచ్చారు.

## రాష్ట్ర స్థాయి యోగాసనాలు పోటీలకు 43 మంది ఎంపిక



**నెల్లిమర్ల, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల రామకృష్ణ ధ్యాన మందిరంలో జిల్లా స్థాయి యోగాసనాల పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుంచి 150 మంది హాజరయ్యారు. ఇందులో 43 మంది రాష్ట్ర స్థాయి యోగాసనాలు పోటీలకు ఎంపికైనట్లు యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బూర్లె శ్రీధర్ చెప్పారు. వీరంతా ఈనెల 25, 26, తేదిలలో విశాఖపట్నంలోని వెంకోజిపాలెం సిఎంఆర్ ఫంక్షన్ హాలులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి యోగాసనాల పోటీలలో పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో యోగాపాధ్యాయులు సన్యాసిరావు, నడుపూరు పైడిరాజు, మద్దిల సంతోషి భారతి పాల్గొన్నారు.

## ప్రతి రోజూ విశాఖ–పార్వతీపురం నూతన (మెమో) ట్రైన్

**బొబ్బిలి, అక్టోబర్ 19: మేజర్ న్యూస్ :** అందుబాటులోకి వచ్చిన కొత్త ట్రైన్ తో ప్రయాణీకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇకనుంచి ఈ కొత్త ట్రైన్ ప్రతిరోజూ అందు బాటులో ఉంటుంది. ట్రైన్ నెంబర్ 08501 మెము స్పెషల్ విశాఖపట్నం నుండి ఉదయం 10 గంటలకు బయలుదేరి పార్వతిపురంకి 12 20 నిమిషాలకి రావడం జరుగుతుంది. అలాగే 08502 పార్వతిపురం నుండి 12: 45 బయలుదేరి విశాఖపట్నం కి సాయం త్రం నాలుగు గంటలకు చేరుకుంటుంది. ఈ మెమో ట్రైన్‌తో ప్రయాణీకులకు సులభతరంగా ఉంటుంది.



## సామాజిక సేవల్లో.. ఖాదర్ షా దర్బార్ అత్యున్నతమైనది..!

### – రాష్ట్ర వక్ఫ్ సీఈవో మొహ్మద్ ఆలీ.. – ఖాదర్ బాబా దర్బార్ షరీఫ్ సందర్శన..





**విజయనగరం టౌన్ అక్టోబరు 19 మేజర్ న్యూస్ :** సామాజిక సేవల్లోనూ, మత సామరస్యతను కాపా డడంలో, నిరుపేద ముస్లిం మైనార్టీ వర్గాల అభ్యున్నతికి కృషి సల్పడంలో రాష్ట్రంలోనే విజయనగరం ఖాదర్ షా దర్గా, దర్బార్ అత్యున్నతమైన స్థానంలో ఉందని రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈవో ఎస్ మోహమ్మద్ ఆలీ అన్నారు. హుజూర్ హజరత్ ఖాదర్ షా వలీ దర్బార్ ను రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈవో ఎస్ మోహమ్మద్ ఆలీ సిబ్బందితో కలిసి సందర్శించారు. వక్ఫ్ ఆస్తుల కంప్యూటరీకరణ, నైపుణ్య అభివృద్ధి కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఉత్త రాంధ్ర జిల్లాల్లోని దర్గా షరీఫ్ ముతవల్లి (ధర్మకర్త)లు, మజీద్ కమిటీలతో నిర్వహించిన అవగాహన సమా వేశానికి విశాఖ వచ్చిన వక్ఫ్ బోర్డు సీఈవో ఎండీ ఆలీ ఆ కార్యక్రమం అనంతరం విజయనగరం బాబామెట్ట ఖాదర్ బాబా దర్బార్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా ఖాదర్ బాబా దర్గా, దర్బార్ షరీఫ్ ముతవల్లి డాక్టర్ మొహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ (ఖలీల్ బాబు) వారికి సాదర స్వాగతం పలికారు. సూఫీ సంప్రదాయం ప్రకారం రాష్ట్ర వక్ఫ్ సీఈవో మొహ్మద్ ఆలీ ను ఖలీల్ బాబు సత్కరించారు. ముస్లిం మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు, బాలలతో మమేకమైన సీఈవో ఎండీ ఆలీ విద్యావశ్యకత, నైపుణ్య అభివృద్ధి గూర్చి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వక్ఫ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి షేక్ మహమ్మద్ అలీ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రి ఎన్ ఎండీ ఫరూఖ్ ఆదేశాలు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ వారి సూచనల మేరకు సామాజిక సేవలో, నిరుపేద ముస్లిం వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తూ రాష్ట్రంలోనే అత్యుత్తమ స్థానంలో ఉన్న విజయనగరం ఖాదర్ బాబా దర్గా, దర్బార్ షరీఫ్ ను సందర్శించడం జరిగిందని పేర్కొన్నారు. గత పదేళ్లుగా ఖలీల్ బాబు, అంతకు ముందు వారి తండ్రి అతావుల్లా షా వారు ప్రహరీ గోడ కూడా లేక అన్యాక్రాంతం అవ్వబోతున్న ఖాదర్ బాబా దర్గా, దర్బార్ షా ఆస్తులను కాపాడుతూ, వాటిని మరింత అభివృద్ధి చేశారని కొనియాడారు.

ఖాదర్ షా దర్బార్ లో దశాబ్దాల కాలంగా నిర్విరామ అన్న సమారాధనతో నిరుపేదల ఆకలి తీర్చడం ఇక్కడి సామాజిక సేవా ప్రత్యేకత అని, తద్వారా అట్టడుగున ఉన్న నిరుపేద ముస్లీం సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం ఖాదర్ బాబా దర్గా, దర్బార్ షరీఫ్ కృషి చేస్తోందని ప్రశంసించారు. టెర్రా కోట్ మట్టి పాత్రల కుటీర పరిశ్రమ ద్వారా ఒక వైపు పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ, ఇంకో వైపు మహిళా సాధికారతకు కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఈ తరహా సామాజిక సేవలతో పాటు, నిరుపేద ముస్లీం మైనార్టీల అభ్యున్నతి కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న రాష్ట్రంలోని దర్గా, దర్బార్ షరీఫ్ ల్లో అత్యున్నత గుర్తింపు పొందిన కేంద్రంగా విజయనగరం ఖాదర్ వలీ బాబా దర్గా దర్బార్ షరీఫ్ నిలిచిందని అన్నారు. రాష్ట్ర వక్ఫ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఖాదర్ బాబా దర్గా, దర్బార్ షరీఫ్ సేవలను ప్రత్యేకంగా గుర్తిస్తూ, ఇక్కడ ముస్లింలతో పాటు అన్ని సామాజిక వర్గాలకు సాంప్రదాయ నైపుణ్య అభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్) కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముతవల్లి ఖలీల్ బాబు కు సూచించడం జరిగిందన్నారు.




## నేడు పి జి ఆర్ ఎస్ కార్యక్రమం రద్దు



అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్: దీపావళి పండుగ సందర్భంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్)ను సోమవారం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అక్టోబర్ 20వ తేదీన దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వం సెలవుదినము .కావున సోమవారం జరుగు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) నిర్వహించబడదని ఆమె తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

## రైవాడ జలాశయంలోకి పెరిగిన వరద నీటి ప్రవాహం

**– మూడు గేట్లు ద్వారా 4000 క్యూసెక్కులు నీరు విడుదల**



దేవరాపల్లి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్: రైవాడ జలాశయంలోకి అధికంగా వరద ప్రవాహం పెరగడంతో ఆదివారం మూడు గేట్లు ఎత్తి శారదా నదిలోకి వరద నీరు విడుదల చేశారు. తెల్లవారుజామున 4 గంటల, మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల ప్రాంతంలో అనంతగిరి ప్రాంతంలో ఒక్కసారిగా కురిసిన అధిక వర్షం వలన రైవాడ జలాశయం నీటి మట్టం ఒక్కసారిగా పెరిగింది. ప్రస్తుతం రైవాడ జలాశయం నీటి మట్టం 113.83 మీటర్లుకు చేరుకుంది. రైవాడ జలాశయం గరిష్ట నీటి మట్టం 114.00 మీటర్లు కాగా ప్రస్తుతం జలాశయంలోకి వస్తున్న వరద నీరు (ఇన్ఫ్లో) సుమారు 3000 కూసెక్కులు ఉంది. దీంతో జలాశయం స్పిల్వే ద్వారా మూడు గేట్లు తెరచి 4000 క్యూసెక్కులు నీటిని జలాశయం నుండి శారదానదిలోకి వరద నీరు విడిచిపెట్టారు. జలాశయం దిగువనున్న నదీ పరివాహక ప్రాంతం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జలాశయం అధికారులు హెచ్చరించారు.

# అనకాపల్లిలో జీఎస్టీ షో అట్టర్ ఫ్లాప్

- సహకరించని వ్యాపార వర్గాలు
- స్టాల్స్ ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్న జీవీఎంసీ
- పెదవి విరుస్తున్న ప్రజలు



అనకాపల్లి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పట్టణంలో రెండు రోజులు పాటు నిర్వహించిన జీఎస్టీ సంబరాలు పేరున చేసిన షో అట్టర్ ఫ్లాప్ అయ్యింది. కేంద్ర ప్రభుత్వం అసలు తగ్గించింది జీఎస్టీ అయినా ఖరీదైన బ్రాండెడ్ వ్యాపార సంస్థలు, మోటారు కంపెనీ వ్యాపార వర్గాల వారు అసలు సహకరించిన దాఖలాలు కానరాలేదు. సాధారణ మధ్య తరగతి కుటుంబాలకు అవసరమైన ఎలక్ట్రానిక్ వస్తువులేమి జీఎస్టీ సంబరాల్లో కనిపించలేదు. జీవీఎంసీ ఏర్పాటు చేసిన సుమారు 41 స్టాల్ లలో కనీసం 20 షాపులు కూడా నిండుకోలేదు సరికదా ఉన్నవాటిలో కూడా జీఎస్టీ కి సంబంధంలేని పానీపూరి, ఛాట్, బాదంమిల్క్, ఐస్ క్రీమ్ బళ్లుతో స్టాల్స్ నింపుకునే దుస్థితి కనిపించింది. ప్రత్యేక ఆకర్షణగా కొన్ని స్టాల్స్ లో చీకులు అమ్ముతుండగా, మరో స్టాల్ లో రింగ్ ఆట కూడా ఏర్పాటు చేసారు. ప్రధానంగా వస్త్ర షాపులకు సంబంధించి స్టాల్స్ లేకపోవడం విశేషం. అనకాపల్లిలో ఉన్న మెగా షాపింగ్ మాల్స్ వారిని ఈ సంబరాలకు రప్పించడంలో జీవిఎంసీ అధికారులు విఫలమయ్యారు. అలాగే ఎలక్ట్రానిక్ వస్తువులకు సంబంధించి ఒక స్టాల్ కూడా కనిపించలేదు. మొదటిరోజు కనిపించిన టూ వీలర్స్ బైకులు, ఆటోలు రెండవరోజు కనిపించలేదు. ఈ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొనడానికి వచ్చిన ప్రజలు స్టాల్స్ చూసి బిత్తరపోయారు. ఇక్కడ ఏమీ లేదు కానీ అధికారులు ఇంత ఆర్భాటం ఎందుకు చేసారంటూ విసుక్కోవడం కనిపించింది. కాగా పట్టణ ప్రధాన రహదారిలో ట్రాఫిక్ మళ్లించి మరీ రోడ్డుపై స్టాల్స్ ఏర్పాటు చేయడం వలన ఇటు వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అటు ప్రధాన రహదారిలో వ్యాపారస్తులు సైతం వ్యాపారాలకు ట్రాఫిక్ ఇబ్బందికావడంతో రెండు రోజులూ అవస్థలు పడ్డారు. అలాగే ఎన్టీ ఆర్ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన డాన్స్ బేబి డాన్స్ కార్యక్రమం వద్ద మాత్రం పెద్ద సంఖ్యలో జనం కనిపించడం విశేషం. కొనుగోళ్లతో కిట కిట లాడాల్సిన స్టాల్స్ లో బేరాలు లేక గోళ్ల గిచ్చుకుంటూ కూచోవడం కనిపించింది. కనీస స్థాయిలో అమ్మకాలు లేని ఈ స్టాల్స్ ఏమిటో, దీని వలన ప్రజలకు వీరు కలిగించిన అవగాహన ఏమిటో అధికారులకే తెలియాలి. ఇంత ఆర్భాటంగా జీవీఎంసీ చేసిన లక్షలాది రూపాయలు ఖర్చు బూడిదపాలేనని ప్రజలు పెదవి విరుస్తున్నారు.

## ఘనంగా అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్




అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 18, మేజర్‌న్యూస్: అనకాపల్లిలోని జీఎన్‌టి రోడ్ (మెయిన్ రోడ్)లో "సూపర్ జీఎస్‌టీ – సూపర్ సేవింగ్స్" ప్రచారంలో భాగంగా నిర్వహించిన "అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్" ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఇటీవల తగ్గించిన జీఎస్‌టీ రేట్ల ప్రయోజనాల గురించి అవగాహన పెంచడం మరియు గృహాలు, చిన్న వ్యాపారాలు మరియు మధ్యతరగతికి అందుబాటులో ఉన్న స్పష్టమైన పొదుపుల గురించి విస్తృతమైన ప్రజా అవగాహనను కల్పిస్తూ అక్టోబర్ 18 మరియు 19 తేదీలలో అనకాపల్లిలోని జీఎన్‌టి రోడ్ (మెయిన్ రోడ్)లో ఏర్పాటుచేసిన "అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్" లో రెండవ రోజు ఆదివారం ఏర్పాటుచేసిన అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి అతిదులుగా రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, జి వి ఎం సి జోనల్ కమీషనర్ కె. చక్రవర్తి, కార్పొరేటర్ హాజరయ్యారు.

## ప్రకాష్ లో ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు



పాయకరావుపేట, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్: ప్రకాష్ ఆయుర్వేద హాస్పిటల్ లో ఆయుర్వేద మూల పురుషుడు ధన్వంతరి జయంతి, జాతీయ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకుని ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.శ్రీ ప్రకాష్ ఆయుష్ చారిటబుల్ రీసెర్చ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సిహెచ్.వి.కె నరసింహారావు రామ సీత దంపతులు,వేద పండితులు శాస్త్రోక్త మంత్రోచ్ఛారణల నడుమ ధన్వంతరి హోమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు కన్నాలయం గోపాలన్ రవీంద్రన్, ప్రవచన కర్త,ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావు విచ్చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యు.ఇందులాల్, సైకలాజికల్ కౌన్సిలర్ అపర్ణ శర్మ, శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్,ఆలపాటి రాజేంద్రప్రసాద్,డాక్టర్ టి.రమేష్ బాబు,డాక్టర్ ఎం.ఏ సుమయ్య, ఆయుర్వేద ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

**: స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



నర్సీపట్నం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్: ప్రజాసేవయే పరమావధిగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఒక వరంలా అండగా నిలుస్తోందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఆదివారం నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలువురు లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఒకే రోజు 11 మంది లబ్దిదారులకు రూ. 10,83,997/- విలువైన చెక్కులను ఆయన అందజేశారు. వీరిలో నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధి నుండి ఒకరు, రూరల్ మండలం నుండి ముగ్గురు, మాకవరపాలెం మండలం నుండి ఐదుగురు, నాతవరం మండలం నుండి ఇద్దరు లబ్దిదారులు ఉన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, "అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తోంది. నర్సీపట్నం నియోజకవర్గంలో ఇప్పటివరకు 90 మంది లబ్దిదారులకు సుమారు రూ. 92 లక్షల 70 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించగలిగాం. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా వ్యక్తిగత చొరవ తీసుకుంటానని" హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకల అప్పలనాయుడు. జడ్పిటిసి రమణమ్మ బొలెం రాంప్రసాద్ . కౌన్సిలర్ డబ్బిరు శ్రీకాంత్ మాకవరపాలెం మండలం నాయకులు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు




# పెట్టుబడులు - పాలసీ మేకింగ్‌పైన చర్చిద్దాం

- సిఎం చంద్రబాబు

**- నాలెడ్జ్ షేరింగ్, మేధోమథనానికి వేదికగా విశాఖ సీఐఐ సదస్సు**

**- ఏపీని ఏఐకి చిరునామాగా మారుద్దాం**

**విశాఖ సిటీ, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** ఏపి లో పెట్టుబడుల రాబట్టడమే కాదు వాటితో పాటే పాలసీల తయారీలో కూడా చర్చ జరగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విశాఖలో నవంబరు 14,15 తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సీఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో ప్రభుత్వం నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సులో పెట్టుబడులతో పాటు పాజిటివ్ పాలసీ మేకింగ్‌పై కూడా చర్చ జరగాలని సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం పెట్టుబడులు, ఒప్పందాలకే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్, వివిధ అంశాలపై మేధోమథనం జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షకు పరిశ్రమల శాఖామంత్రి టీజీ భరత్, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఈడీబీ అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా భారత పరిశ్రమల సమాఖ్య డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, సీఐఐ ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సులో దావోస్ తరహాలోనే పెట్టుబడిదారులు, పాలసీమేకర్ల మధ్య చర్చలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పెట్టుబడులు, ఎంఓయూలకు మాత్రమే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్ కోసం కూడా ప్లీనరీ సెషన్లు, బ్రేకవుట్ సెషన్లు నిర్వహించాలని సూచించారు. అంశాల వారీగా చేపట్టే ఈ సెషన్లలో విధానాలపై మేధోమథనం జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, ప్రజలకు మేలు జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ఏఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్లు, ఆరోగ్య రంగం, ఇన్నోవేషన్, ఆర్ అండ్ డీ, స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్ లాంటి అంశాలపై సదస్సులో చర్చించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, చైన్ లింకేజీతో పాటు నాణ్యమైన ఉత్పత్తుల తయారీ లాంటి అంశాలపై చర్చించాలన్నారు. లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, వేర్ హౌస్, కోల్డ్ స్టోరేజీలు లాంటి అంశాలతో పాటు అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్‌లో విలువ జోడింపు, స్వచ్ఛ ఆంధ్రా, సర్క్యులర్ ఎకానమీ, పీ4 లాంటి అంశాలపై కూడా చర్చించేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు.

**అంతర్జాతీయ స్థాయిలో భాగస్వామ్య సదస్సు:**

పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వ పాలసీలే కీలకం అవుతాయని, ప్రస్తుతం ఏపీలో అమలు చేస్తోన్న నూతన పారిశ్రామిక విధానాల ద్వారా గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ కంపెనీలు ఏపీలో భారీ పెట్టుబడులతో ముందుకు వచ్చాయని సీఎం అన్నారు. 15 బిలియన్ డాలర్ల అతిపెద్ద పెట్టుబడితో గూగుల్ సంస్థ విశాఖలో డేటా ఏఐ హబ్ ఏర్పాటు చేస్తోందన్నారు. గూగుల్ రాకతో విశాఖ హ్యాపెనింగ్ సిటీగా మారిందన్నారు. సానుకూల విధానాలతోనే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అప్పుడే సంపద సృష్టికి ఆస్కారం కలుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు. పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల నైపుణ్యం నిరంతర ప్రక్రియగా ముందుకుసాగాలని అన్నారు. మానవ వనరులే మనకు ఉన్న అతిపెద్ద మూలధనం అని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. వీటన్నిటిపైనా భాగస్వామ్య సదస్సులో చర్చ జరగాలని సీఎం పేర్కొన్నారు. విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు హాజరయ్యే వారికి హోం స్టేలో వసతి కల్పించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. దేశ విదేశీ కంపెనీల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సీఎంలు, మంత్రులను, నిపుణులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించాలని సీఎం స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో ఉన్న విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యా సంస్థలు కూడా హాజరయ్యేలా చూడాలని అన్నారు. దేశ ప్రయోజనాలు ఆశించి అంతర్జాతీయస్థాయి కార్యక్రమంగా ఈ భాగస్వామ్య సదస్సును ఏపీ నిర్వహిస్తుందని సీఎం స్పష్టం చేశారు. సదస్సులో చర్చించాల్సిన వివిధ అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమాలు అనుసంధానించాలని ముఖ్యమంత్రి అన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఏఐ తరహాలో ఏపీ టూ ఏఐ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం సూచించారు. భాగస్వామ్య సదస్సులో ఏపీలో వనరులు, పెట్టుబడి అవకాశాలను వివరించేలా ప్రజంటేషన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎకనామిక్ కారిడార్లు, పారిశ్రామిక క్లస్టర్లు, అమరావతి బ్లూ గ్రీన్ కేపిటల్, వాటర్ సెక్యూరిటీ, ఫ్యూచరిస్టిక్ వర్క్ ఫోర్స్, సుపరిపాలనలో టెక్నాలజీ అనుసంధానం లాంటి అంశాలను ప్రస్తావించాలని పేర్కొన్నారు. 21వ శతాబ్దం భారత్‌దే అన్న విధానంలో ప్రజంటేషన్ ఉండాలని అధికారులకు, మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

## గూగుల్ డేటా సెంటర్ తో దీపావళి సంబరాలు

**భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



ఆనందపురం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్: ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో ఏర్పాటు చేయనున్న గూగుల్ డేటా సెంటర్ రూపంలో ఈసారి దీపావళి మనకు ముందే వచ్చి ఆనంద వెలుగులు నింపిందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆనందం వ్యక్తం చేశారు. టీసీఎస్.. సత్వా.. కాగ్నిజెంట్.. యాక్సెంచర్.. సిఫీ.. వంటి అంతర్జాతీయ కంపెనీల రాకతో విశాఖ ఐటీ గమ్య స్థానమన్న పేరును ఖరారు చేసుకుందని వచ్చే దీపావళి నాటికి మరిన్ని ప్రఖ్యాత ఐటీ, టూరిజం, రియల్ ఎస్టేట్ వంటి కంపెనీలు ఏర్పాటై యువతకు వేలాది ఉద్యోగ అవకాశాలు ఆవిష్కృతం కానున్నాయన్నారు. కూటమి ప్రభుత్వ సారథ్యంలో రాష్ట్రమంతటా అభివృద్ధి కాంతులు ప్రసరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## చీకటిని తరిమేస్తూ వెలుగులు నింపే పండుగ దీపావళి

**- దీపావళి పండుగ దృష్ట్యా మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు సూచనలు - ఉల్లాసంగా ఉత్సాహంగా దీపావళి జరుపుకోవాలని విజ్ఞప్తి**



**తగరపువలస, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా మరియు భీమిలి నియోజకవర్గం ప్రజలకు మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముందుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటి పై వెలుగు, చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి పండుగ అని ఆయన అన్నారు. ఈ దీపావళి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు, సుఖ సంతోషాలు తీసుకురావాలని కోరుకుంటున్నానని, వాతావరణ కాలుష్యం, శబ్ద కాలుష్యం తక్కువగా ఉత్పత్తి చేసే టపాసులు మాత్రమే కాల్చాలని, నూనె దీపాలు వెలిగించి సాంప్రదాయ బద్ధంగా దీపావళి జరుపుకోవాలని, టపాసులు కాల్చే సమయంలో సిల్క్ దుస్తులు దరించకపోవడం మంచిదని, అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్న పిల్లలు విషయంలో జాగ్రత్తలు వహిస్తూ కుటుంబ సమేతంగా దీపావళి పండుగ ఆనందంగా, ఉల్లాసంగా జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# క్రీడల్లో ప్రతిభావంతులు ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** క్రీడల్లో ప్రతిభ సాధించిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే పి వి.జి.ఆర్ నాయుడు (గణబాబు) అన్నారు. ఆదివారం సాయంత్రం ఆంధ్రాయూనివర్సిటీ రామనేని కోదండరామయ్య సెమినార్ హాల్లో ది ఒలింపి క్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భం గా మాట్లాడుతూ క్రీడల్లో పాలిటిక్స్ ఎక్కువయిందన్నారు. దురదృష్టం క్రీడా సంఘాల్లో కొన్నిచోట్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ పాలిటిక్స్ ఎదుర్కోవడానికి కొంత సమయం పడుతుందన్నారు. ఏయూ డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయ విమోహన్ క్రీడల అభివృద్ధి కృషి చేస్తున్నారని, బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు,రిటైర్డ్ ఎ స్పీగా చేసిన టి.ఎస్.ఆర్ ప్రసాద్ బాస్కెట్ బాల్ ను అభివృద్ధికి కృషి చేసారన్నారు. ఒలింపి క్ అసోసియేషన్ కు కృషి చేసిన స్వర్గీ కోదండ రామయ్య ని తెలిపారు. ఆయన విశాఖలో మంచి క్రీడాకారులుగా తయారు చేయాలని ఉద్దేశ్యం ఉందేదన్నారు. ఆయన కృషి ప్రశ సనీయంగా తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రీడలు అంటే చాలా ఇష్టమని , జాతీయ క్రీడలు నిర్వహించే విధంగా ప్రతిపాదనలు చేస్తున్నారన్నారు. క్రీడలకు ప్రోత్సాహకాలు కూడా ఉన్నాయని, క్రీడల్లో ప్రతిభ సాదించిన వారికి ఉద్యోగ అవకాశాలు ప్ర భుత్వం కల్పిస్తుందన్నారు. ది ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ ప్రతిభావంతులయిన క్రీడాకారులను మిగతా క్రీడాకారులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. క్రీడల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ క్రీడాకారులకు, క్రీడా సంఘాల ప్రతినిధులకం, కోచ్ లకు అభినందనలు తెలిపారు. ది ఒ లింపిక్ అసోసియేషన్ ఎంతో సమైఖ్యతో క్రీడలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. ది ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డి ప్రశన్నకుమార్ మాట్లాడుతూ హాకీ లెజెండ్ ధ్యాన్ చంద్ జాతీయ దినోత్సవం సందర్భంగా కార్యక్రమాలు చేయాల్సి ఉండగా ఇప్పుడు నిర్వహించడం జరిగిందన్నారు. హాకీ మాత్రికుడు ధ్యాన్ చంద్ గురించి వివరించారు. ది ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి కె. సూర్యనారాయణ మా ట్లాడుతూ ప్రతి ఏడాది ప్రతిభ గల క్రీడాకారులకు స్పోర్ట్స్ జర్నలిస్ట్ అవార్డు ఇవ్వడం జర గుతుందని ఈ ఏడాది కోచ్ లకు కూడా అవార్డులుతోపాటు నగదు బహుమతిని అందించడం జరిగిందన్నారు. శాప్ బోర్డు డైరెక్టర్ రాజు, రిటైర్డ్ పోలీస్ అధికారి టి.ఎస్.ఆర్ ప్రసాద్ ద్రోణాచార్య అవార్డీ ఐ వెంకటేశ్వరావు, ఎస్.వెంకటేశ్వరరావు బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు రవిరాజు, అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు డి. నాగేశ్వరరావు, జివిఎంసి నిన స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, అధ్యక్షత వహించిన డిఎస్ఓ హ్యాండ్ బాల్ కోచ్ డాక్టర్ గోపీ కృష్ణ, బాక్సింగ్ శ్రీనివాసరెడ్డి, పి.వి.ఎన్ ప్రసాద్ రెడ్డి అథ్లెటిక్స్, కుమార్ వాలిబాల్, సిహెచ్ రాజు, మెహన్ వెంకటరామ్ స్విమింగ్, కె. ఎ లక్ష్మి అథ్లెటిక్స్, సిహెచ్ నాగేశ్వ రరావు, ట్రయథ్లాన్, కె సూర్యనారాయణ వెయిట్ లిఫ్టింగ్ తదితర కోర్టు అధికార్లు, క్రీడాకారులను, క్రీడా జర్నలిస్ట్ లను సత్కరించారు.

# ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఫ్లాష్‌మాబ్





**(మేజర్ న్యూస్, విశాఖపట్నం)** ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల సాంస్కృతిక క్లబ్ ఏయూ యునైటెడ్ దీపావళి సందర్భంగా శనివారం సాయంత్రం ఆంధ్ర విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల బాస్కెట్‌బాల్ కోర్టులో ఫ్లాష్ మాబ్‌తో జరుపుకుంది – "పచ్చని మార్గాన్ని వెలిగించండి" అనే థీమ్‌తో – దీపావళిని కాలుష్యంతో కాకుండా ప్రకాశంతో జరుపుకుందం. పర్యావరణ అనుకూలమైన దీపావళి పండుగను జరుపుకోవడానికి దీపావళి నాడు బాణసంచా లేకుండా పచ్చదనాన్ని నాటడానికి మరియు ప్రోత్సహించడానికి క్లబ్ విద్యార్థులకు విత్తనాలను అందించింది.క్లబ్ అధ్యక్షుడు సనపల బాలాజీ మరియు ఉపాధ్యక్షుడు సాత్విక్ విద్యార్థులకు బాణసంచా లేకుండా విత్తనాలు లేదా మొక్కలు నాటడం గురించి అవగాహన మరియు ప్రసంగాన్ని అందించారు. విద్యార్థులు ఆనందంతో వచ్చి ఈ కార్యక్రమాన్ని ఆస్వాదించారు మరియు విత్తనాలను నాటడానికి చొరవ తీసుకున్నారు.

# పేదల సంక్షేమమే వైసీపీ ధ్యేయం

**: ధర్మాన కృష్ణదాస్**

**– రచ్చబండకు అనూహ్య స్పందన**



**నరసన్నపేట, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వంటి ప్రజావ్యతిరేక నిర్ణయాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, పేదల సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఆదివారం నరసన్నపేట నియోజకవర్గం, పోలాకి మండలం మబగాం గ్రామంలో జరిగిన 'రచ్చబండ' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉదయం 8:00 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో మబగాం, వనితమండలం, తలసముద్రం క్లస్టర్ పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రసంగంలో ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ, "వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పేద విద్యార్థులు ఉన్నత విద్య, వైద్యం పొందాలనే ఆశయంతో కొత్త మెడికల్ కళాశాలలను స్థాపించారు. వాటిని ప్రైవేటుపరం చేయాలనే ఆలోచన పేదలకు తీవ్ర అన్యాయం చేస్తుంది. ప్రభుత్వ వైఫల్యాలు, సంక్షేమ పథకాల రద్దుపై ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి చైతన్యం నింపాలి" అని పిలుపునిచ్చారు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు, మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు దోల సాయి , నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు,మండల యూత్ అధ్యక్షులు రెంటికోట త్రినాధరావు, మండల బూత్ కమిటీ అధ్యక్షులు చింతాడ ఉమా మహేశ్వరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బెలమాన గడ్డెయ్య,మండల ఎస్టి సెల్ త్రినాథ , జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కణితి సతీబాబు, మండల ఉప అధ్యక్షులు రావాడ అప్పన్నరాజు, సర్పంచ్లు ఎన్ని వెంకటేష్ , పిట్ల సూర్యనారాయణ , ఎంపిటిసి బావన వైకుంఠరావు, బైరి వరలక్ష్మీ , మాజీ ఎంపిటిసి మార్పు విజయ్ కుమార్, గ్రామ అధ్యక్షులు ధర్మాన లక్ష్మణదాస్ , బొంగు కేశవరావు , ధర్మాన ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.




## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్ శంకర్



**నరసన్నపేట, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ కలివరంపేట సాయిబాబా మందిరం నుండి కలివరంపేట జంక్షన్ వరకు రెండు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం సర్పంచ్ బుర్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు ఈ రోడ్డు నిర్మాణానికి కేటాయించినట్లు తెలియజేశారు. నరసన్నపేట మేజర్ పంచాయతీ అభివృద్ధికి గత ఐదేళ్లుగా పెద్దల సహకారంతో ఎంతో కృషి చేసినట్లు తెలియజేశారు. పట్టణంలో మౌలిక వసతులు కల్పన, సీసీ రోడ్ల నిర్మాణాలు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, పారిశుధ్యం మొదలగు వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపించినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోరాడ చంద్ర భూషణ గుప్త, ఎంపీటీసీ వైశ్యరాజు కేశవరాజు వీధి పెద్దలు పాల్గొన్నారు

# కూర్మ క్షేత్రానికి మహర్దశ

**: కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు**



**శ్రీకాకుళం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** ప్రసిద్ధి చెందిన శ్రీకూర్మం ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆదివారం నాడు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి ఆలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రిని మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణ మధ్య స్వాగతం పలికారు. శ్రీ కూర్మ నాథున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆశీర్వచనాన్ని, తీర్థ ప్రసాదనలను అందజేశారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించారు. పురాణ ప్రాశస్త్యత గురించి తెలుసుకున్నారు. పుష్కరిణి పరిసర ప్రాంతాలను ఎలా వృద్ధి చేయొచ్చో క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడిన రామ్మోహన్ నాయుడు.. శ్రీ కూర్మనాథ క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. దేశంలోనే పూజలు జరిగే 7వ శతాబ్దానికి చెందిన ఏకైక పురాతన కూర్మనాథ ఆలయాన్ని మరింత వృద్ధి చెయ్యాల్సిన అవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధి కోసం బోర్డు మెంబర్లు, స్థానికులు, జిల్లా అధికారులతో కలిసి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు స్పష్టం చేశారు. గోడలు, స్తంభాలు, కొన్ని చోట్ల విగ్రహాలను జీర్ణోద్ధరణ చెయ్యాల్సిన పరిస్థితిని వివరించారు. ఇందుకోసం ఈ ప్రాశస్త్యత తెలిసిన నిపుణులతో పనులను చెయ్యాలని ఆలోచన చేస్తున్నామని అన్నారు. ఆలయ విశిష్టతను మరో మెట్టు ఎక్కించేలా.. సంప్రదాయాలకు భంగం కలుగకుండా వ్యవహారాన్ని నడిపే వ్యక్తులు విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ఇప్పటికే శోధించారని తెలిపారు. ఆలయ ధర్మకర్తగా ఉన్న గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు ఇప్పటికే ఆలయ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు గుర్తు చేశారు. ఆలయ పునరుద్ధరణతో పాటు, నిత్యాన్నదానం, అభివృద్ధి, పిండ ప్రధానం కోసం కొత్త భవనం, పుష్కరిణి ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నట్టు స్పష్టం చేశారు. ఇందులో మొదటి విడతగా శ్వేత పుష్కరిణి, పిండ ప్రధాన ప్రాంతంలో భవనం, పార్కింగ్ ప్రాంతాలను అభివృద్ధి చెయ్యనున్నారు. ఇందుకోసం ఇండిగో సంస్థ సి.ఎస్.ఆర్ నిధుల నుండి పది కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినట్టు తెలిపారు. శ్రీకూర్మ క్షేత్రానికి అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధికి అవకాశం ఉందని.. ఆలయంలో అభివృద్ధి లేదు అని బాధపడేవారు మరికొద్ది రోజుల్లో కొత్త శ్రీకూర్మం ను చూస్తారని స్పష్టం చేశారు. శ్రీకాకుళం పరిసర ఆలయాలలో టూరిజం ను అభివృద్ధి చేస్తే జిల్లా అభివృద్ధి సైతం సాధ్యం అవుతుందని, పురాతన ఆలయాల్లో భక్తులకు మరిన్ని మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోడ్పాటుతో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం, దేశం అభివృద్ధి వైపు పయనిస్తోందని, డబుల్ ఇంజన్ సర్కారు.. డబుల్ స్పీడ్ తో వెళ్తుందని తెలిపారు. ప్రధాని మోదీ పాలన లో ఈ పదహారు నెలలు మరింత ప్రత్యేకమైనదని.. అభివృద్ధి విషయంలో రాష్ట్రం ఒక అడుగు వేస్తే కేంద్రం రెండు అడుగుల సహకారం అందిస్తోందని స్పష్టం చేశారు.

# జిల్లా ప్రజానీకానికి దీపావళి శుభాకాంక్షలు

**: వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.**

**– జాగ్రత్తలు పాటించి దీపావళి జరుపుకోవాలని విజ్ఞప్తి**



**శ్రీకాకుళం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** జిల్లా ప్రజలందరికీ దీపావళి పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. అంధకారంపై వెలుగు విజయం సాధించిన దీపావళి పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, ఐకమత్యం, సంతోషం నింపాలని ఆకాంక్షించారు. ఈ దీపావళి ప్రతి ఇంటికి వెలుగు మాత్రమే కాదు, ఆశ, అభివృద్ధి, సంక్షేమం కూడా తీసుకురావాలి. మన రాష్ట్రం మరోసారి వెలుగులా ప్రకాశించడానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, కూటమి ప్రభుత్వ కృషి పునాది అవుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ఈ ప్రభుత్వానికి ధ్యేయమని, ప్రతి నిర్ణయం ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. రైతులు, యువత, మహిళలు, వృద్ధులు, ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.సీఎం చంద్రబాబు నాయుడు చూపుతున్న నాయకత్వం వల్ల రాష్ట్రం మళ్లీ అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోంది. సాంకేతికత, విద్య, వ్యవసాయం, పరిశ్రమ, ప్రతి రంగంలో ఆవిష్కరణలతో ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు లభిస్తున్నాయని అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజల విశ్వాసం కూటమి ప్రభుత్వానికి బలమని, ప్రతి ఒక్కరి ఇంట్లో దీపాలు వెలిగేలా ఆర్థికాభివృద్ధి, అవకాశాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులా మారాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో నిండిపోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నానని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

# దాసన్నతో వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన జాయింట్ సెక్రెటరీ



**నరసన్నపేట, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపీ రాష్ట్ర యువజన జాయింట్ సెక్రటరీగా ఇటీవల నియమితులైన తోట మాధవరావు, మబగాం క్యాంప్ కార్యాలయంలో వైయస్సార్సీపీ జిల్లా ధర్మాన కృష్ణదాస్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించేందుకు అహర్నిశలు శ్రమిస్తానని అన్నారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి గెలుపుకు పార్టీ అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తూ కార్యకర్తలకు ప్రజలకు పార్టీకి నిరంతర సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి బైరాగి నాయుడు, కణిత కృష్ణారావు, ఎంపీటీసీ భావన వైకుంఠరావు ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.




## మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



**గరుగుబిల్లి, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** ప్రజలందరూ ఆనందాల దీపావళిని ఘనంగా నిర్వహించు కోవాలని కోరుతూ, మండల ప్రజలకు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. దీపావళి పండుగ చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయా నికి ప్రతీక అని ఎంపీపీ రామారావు పేర్కొన్నారు.ఆనందోత్సవాలతో నిర్వహించుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి అని తెలిపారు. ఈ శుభసందర్భంగా మండలంలోని ప్రతి ఇంట్లో సంతోషాన్ని, సంపదను, సుఖశాంతులను నింపాలని కోరుకుంటున్నట్లు ఎంపీపీ రామారావు తెలిపారు.

## లొద్ద గిరిజనులతో మమేకమైన జిల్లా కలెక్టర్







**పార్వతీపురం, అక్టోబర్ 19 మేజర్ న్యూస్ :** సాలూరు మండలం లొద్ద గిరిజనులతో జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి మమేకమయ్యారు. గ్రామంలో ఉన్న ప్రతి గిరిజన కుటుంబాన్ని సందర్శించి, ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతున్నదీ, లేనిదీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గృహాలు లేని వారందరికీ గృహాలను మంజూరు చేస్తామని చెప్పారు. వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్న ఆయన గిరిజనులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. స్వచ్ఛమైన ప్రేమాభిమానాలకు గిరిజనులు మారుపేరని కితాబిచ్చారు. లొద్ద జలపాతానికి పర్యాటకులు విచ్చేసేలా మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం లొద్ద జలపాతం ప్రాంతాన్ని కలెక్టర్ నడుచుకుంటూ వెళ్లి సందర్శించారు. ఇటువంటి సుందరమైన ప్రాంతానికి పర్యాటకుల తాకిడితో సందడిగా మారాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా అటవీ శాఖ అధికారి జి.ఏ.పి.ప్రసూన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### అంబటి సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన
## ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**సీతానగరం అక్టోబర్ 19 మేజర్ న్యూస్ :** మండలం అప్పయ్యపేట గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త అంబటి సుధాకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం అప్పయ్యపేట గ్రామంలో జరిగిన కీ॥శే॥సుధాకర్ పెద్దకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర పాల్గొని సుధాకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. సుధాకర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రభుత్వ పరంగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు సబ్బాన శీను. కంకణపల్లి అరవింద్, కార్యకర్తలు ఉన్నారు.

### మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ
## కోటి సంతకాల సేకరణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** నగర పంచాయతీలోని 4, 5, 7 వార్డు లలో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణను స్థానిక పట్టణ అధ్యక్షులు వెలమల మన్మథరావుతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, స్వచ్ఛం దంగా విద్యార్థులు, ఉద్యోగస్తులు స్థానిక ప్రజలు వచ్చి సంతకాలు చేసి ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నా జగనన్న మళ్ళీ రావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలవలస ధవళేశ్వర్ రావు,కౌన్సిలర్లు దుప్పాడ పాపినాయుడు, కడగల రమణ, కిల్లారి మోహన్, కోడెం బాబీ, తూముల లక్ష్మణ రావు, పల్లా భాను, నీలాపు శ్రీను స్వామి, దుంపల రమేష్(చిన్ని), బుక్కూరు దుర్గారావు, పల్లి లక్షుము నాయుడు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నవంబర్ నెలాఖరుకు సీతానగరం వంతెన ప్రారంభిస్తాం

– ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోనే పెండింగ్ ప్రాజెక్టులన్ని పూర్తవుతాయి – ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక సదుపాయాన్ని కల్పిస్తాం

– సీతానగరం వంతెన పన్నును పరిశీలించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**సీతానగరం అక్టోబర్ 18 మేజర్ న్యూస్ :** ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న సీతానగరం కొత్త వంతెన నిర్మాణ పనులు ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాం లో దాదాపు పూర్తి కావచ్చని, ఈ ఏడాది నవంబర్ నెలాఖరు నాటికి ప్రారం భించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. ఆదివారం సీతానగరం నూతన వంతెన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన వివిధ ప్రాజెక్టుల పనులన్నీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి చేయడం జరుగుతుందని, అందులో భాగంగానే మన సీతానగరం వంతెన నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ సీతానగరం బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేసింది అప్పటి తెలుగుదేశం ప్రభుత్వమే అని, తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ ఐదేళ్లలో ఒక్క చిన్న పని కూడా చేసిన దాఖలాలు లేవని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పనులకు శ్రీకారం చుట్టిందని అన్నారు. అయితే ఈ బ్రిడ్జి పనులు ఈ పాటికే పూర్తి కావాల్సి ఉందని, అయితే కొన్ని వర్షాభావ పరిస్థితుల వల్ల పనులు జరగడంలో చాప్యం జరిగిందని, నవంబర్ నెలాఖరుకు ఈ వంతెన పూర్తి కావస్తుందని, ఆ దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే పెదాంకలం నుంచి బూర్జకు బ్రిడ్జి నిర్మాణానికి ప్రపోజల్ పెట్టామని, దీనికి ఆరు కోట్ల రూపాయలతో నిర్మించేందుకు అనుమతులు వచ్చాయని, ఈ పనులు కూడా త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. అలాగే నియోజవర్గంలో ఏ గ్రామానికి అయితే రోడ్డు, కాలువ లేదో అటువంటి గ్రామాలను గుర్తించి పూర్తిస్థాయిలో రోడ్లు, కాలువలు, చిన్నచిన్న వంతెనలు నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు కావాల్సిన ప్రతి మౌలిక సదుపాయాన్ని అందించే బాధ్యత తీసుకున్నారని, మీరంతా సహకరిస్తే మీ సమస్యలన్నీ పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే తో పాటు సీతానగరం మండల తెలుగుదేశం పార్టీ నాయకుల రౌతు వేణుగోపాల్ నాయుడు. కంకణపల్లి అరవింద్. పైల నాగభూషణ్. పెంట సత్యం. కొల్లి సురేష్. బలగ శీను . చిరంజీవి. సాల హరిబాబు.శ్రీధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేలుడు ఘటనతో ప్రమాణానికి గురైన క్షతగాత్రులను పరామర్శ : మాజీ ఎమ్మెల్యే అలజంగి



**పార్వతీపురం, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందు తూన్న ఆర్టీసీ వద్ద జరిగిన పేలుడులో గాయపడిన క్షతగాత్రుడినీ మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు గారు పరామర్శించారు. పేలుడు సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జిల్లా ఆసుపత్రికి వెళ్లి పేలుడు ప్రమాదంలో గాయపడిన వారి వివరాలు ఆసుపత్రి వైద్యాధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అప్పటికే ఇద్దరిని మెరుగైన వైద్యం కొరకు విజయనగరం మరియు వైజాగ్ కేజిహెచ్ ఆసుపత్రికి పంపిం చడం జరిగినదని మూడో క్షతగాత్రుడు బోనెల సుందరరావు కి స్థానికంగా ఆసుపత్రిలో వైద్యం అందించడం జరుగుతుంది అని ఆయనకు తెలియజేశారు. ఈ పరామర్శలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, యూత్ నాయకులు ఎస్.చంద్ర, వెంట పాల్గొన్నారు.

## విద్యార్థులకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్

**– 1100 మంది పాఠశాలల విద్యార్థులు హాజరు.!**



**మెరకముడిదాం అక్టోబరు 19 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం మండలంలో పాఠశాలల స్థాయిలో "చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్" శనివారం నిర్వహించడమైనది. మండలంలోని 9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కేజీబీవీ లలో కలిపి సుమారు 1100 మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాఠశాల స్థాయిలో పాల్గొన్నారు. ఈ పరీక్ష 8 9 10 తరగతి ల విద్యార్థులకు ఈ టాలెంట్ టెస్టును విధిగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. ప్రతి పాఠశాల నుండి ఒక జట్టుగా నంబర్ ఒకటో తేదీ మండల స్థాయి పరీక్షలో పాల్గొనాలి. ఈ కార్యక్రమంలో అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయులు జనవిజ్ఞాన వేదిక సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మరియు జిల్లా జనవిజ్ఞాన వేదిక సభ్యులు శ్రీ ఎం రఘునాథరాజు గారు మరియు యుటిఎఫ్ నాయకులు మండల సింహాద్రి నాయుడు, మండల వెంకటచినప్పల నాయుడు, భూపతి, బి.నవీన్, ఎం.రమణలు పాల్గొన్నారు.

## సప్తధాన్యాంకుర కషాయంతో అధిక పంట దిగుబడి



**బాడంగి, అక్టోబర్ 18 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలం ముగడ గ్రామంలో ఆదివారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్.వన్.వై. ఈశ్వరరావు ఆధ్వర్యంలో రైతులు మత్స శ్రీనివాసరావు, మత్స సూర్యనారాయణ పొలంలో సప్తధాన్యాంకుర కషాయం తయారీ కార్యక్రమం నిర్వహించారు. ఈశ్వరరావు మాట్లాడుతూ "నువ్వులు, బొబ్బర్లు, పెసలు, మినుములు, శనగలు, కొందులు, గోధుమలు ు ఒక్కొక్కటి 100 గ్రాములు తీసుకుని మొలకలు వచ్చాక రుబ్బి, 100 లీటర్ల నీటిలో 10 లీటర్ల పశుమూత్రం కలిపి 24 గంటలు నానబెట్టాలి. ఈ కషాయాన్ని వరి పంట పొట్ట దశలో పిచికారీ చేస్తే గింజ నాణ్యత మెరుగై అధిక దిగుబడి లభిస్తుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఆర్పీ ఎం.పూర్ణమ్మ, మహిళా రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కోసం కోటి సంతకాల సేకరణ



**చీపురుపల్లి అక్టోబర్ 19 మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం కోటి సంతకాల సేకరణ జరుగుతుందని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. కోటి సంతకాల ప్రజాభిప్రాయ సేకరణకు పట్టణంలోని కూరాకుల కాలనీ, చిలుకూరు వీధి, పిల్ల పేట తదితర ప్రాంతాల్లో వైఎస్ఆర్ పార్టీ నాయకులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, ఇప్పిలి అనంతం, మీసాల వరహాల నాయుడు తదితరులు రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఇంటింటా పర్యటించి సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ దాలయ్య, స్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్, వార్డ్ సభ్యులు కంచుపల్లి అశోక్, రౌతు పైడిరాజు, గవిడి కల్కి జీవన్, కర్రోతు ప్రసాద్, పాండ్రంకి వాసు, సూర్యప్రకాష్, మామిడి నర్సింగ్, శ్రీధర్, అప్పడు, కృష్ణ, రామారావు, వెంకీ, రాంకీ పాల్గొన్నారు.

# ఘనంగా ధన త్రయోదశి ప్రత్యేక పూజలు





**పూసపాటిరేగ, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** మండలంలోని కుమిలి ద్వాదశ దేవాలయ సన్నిధిలో ఉన్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో ధన త్రయోదశి ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి ఈ పూజలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయ ప్రధాన అర్చకులు కొమ్ముపల్లి కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో లక్ష్మి నిన్సిహస్వామి వారికి ఆది దేవుడైన షోడశ గణపతి ప్రత్యేక పూజలను నిర్వహించారు, మండపారాధంతోపాటు అనంతరం లక్ష్మీనరసింహస్వామి విగ్రహాలకు పాలభిషేకాలతో పాటు పంచామృతాలతో కూడిన అభిషేకాలను నిర్వహించారు అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి అష్టోత్తర శతనామావళి పూజలను నిర్వహించారు. దీపావళి ముందు వచ్చే ధన త్రయోదశి విశిష్టతను ఈ సందర్భంగా భక్తులకు కామేశ్వర శర్మ వివరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## క్యాన్సర్ పట్ల అవగాహన అవసరం




**చీపురుపల్లి అక్టోబర్ 19 మేజర్ న్యూస్ :** క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బాబురావు అన్నారు. ఆదివారం స్థానిక మూడు రోడ్ల జంక్షన్ వద్ద మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విజృంభిస్తున్న రోగాలతో పాటు క్యాన్సర్ వ్యాధి ఒకటని, దీని పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకించి మహిళలు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, ఇండియన్ రెడ్ క్రాస్ నిర్వహణ కమిటీ సభ్యులు బివి గోవిందరాజు మాట్లాడుతూ స్వచ్ఛందంగా సేవ చేయుటకు మానవీయత సంస్థ ముందుందని ఏ ఒక్కరికైనా సహాయం కావాలంటే స్వచ్ఛందంగా తమ సంస్థ ముందుకు వస్తుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, గుండె సంబంధించిన ఇతర పరీక్షలు డాక్టర్ తులసి మహాలక్ష్మి నిర్వహించారు. సంస్థ ద్వారా ప్రతి 15 రోజులకు ఒకసారి మండలంలోని గ్రామాల వారీగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఏ గ్రామంలో వారైనా ఉచిత కంటి పరీక్షలు వైద్య పరీక్షలు నిర్వహించుట కొరకు 8919264993, 9247818604 సెల్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు, కనకమహాలక్ష్మిదేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, చీపురుపల్లి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ విజినిగిరి శ్రీనివాసరావు, రామ్మూర్తి నాయుడు, మీసాల లక్ష్మణ రావు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ కోచ్‌గా కంది హేమంత్



**చీపురుపల్లి అక్టోబర్ 19 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి పట్టణానికి చెందిన ఎయిర్ ఫోర్స్ ఉద్యోగి కంది హేమంత్ ఫ్రాన్స్ లోని ఆల్ బిలో జరగనున్న 24 గంటల అల్ట్రా రన్నింగ్ ఛాంపియ న్షిప్ పోటీలకు దేశం నుండి అథ్లెటిక్స్ కోచ్‌గా ఎంపిక కావడం పట్ల స్థానిక క్రీడాకారులు గ్రామ స్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాదిలో ఇంటర్నేషనల్ ఆఫ్ అల్ట్రా రన్నర్ ఐఎయు ఆధ్వర్యంలో బెంగుళూరులో జరిగిన 100 కిలో మీటర్ల అల్ట్రా రన్నింగ్ ప్రపంచ ఛాంపియన్షిప్ పోటీలకు కంది హేమంత్ కోచ్‌గా వ్యవహరించారు. హేమంత్ నిత్యం ఫిట్నెస్ పై శ్రద్ధ చూపించి ఒవైపు ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌గా ఉద్యోగంలో ఉంటూ మరోవైపు చీపురుపల్లి పరిసర ప్రాంతంలో నిరుపేద విద్యార్థులందరికీ శారీరక దేహదారుఢ్య శిక్షణ ఉచితంగా అందజేస్తూ పలువురు మన్ననలు పొందుతున్నాడు. హేమంత్ వద్ద కోచింగ్ తీసుకున్న సుమారు 18 మంది యువతీ యువకులు తాజాగా జరిగిన పోలీస్ ఉద్యోగ నియామకాల్లో ఉద్యోగాలను కూడా సాధించారు. ఉద్యోగిగా అటు దేశానికి సేవలందిస్తూ స్థానిక యువకుడిగా స్థానిక నిరుద్యోగుల పట్ల దృష్టి సారించి పోలీస్, డిఫెన్స్, నేవీ ఉద్యోగాల కొరకు అవసరమైన సూచనలు సలహాలతో పాటు ఫిట్నెస్ పరీక్షలు కూడా నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు.

### హరిత దీపావళి జరుపుకుందాం వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించుదాం

**బొబ్బిలి, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** హరిత దీపావళి జరుపుకోవడం ద్వారా వాతావరణం కాలుష్యాన్ని నియంత్రించే అవకాశం ఉందని గ్రీన్ బెల్ట్ అధ్యక్షులు ఎన్వి రమణ మూర్తి తెలిపారు. ఈమేరకు శనివారం నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద హరిత దీపావళి ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రతినిధి కె.విజయ గౌరి, బాల, సత్యా రావు, దాసు మాష్టారు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా సోదరులకు అండగా సిరమ్మ

**– హెల్త్ ఇన్సూరెన్స్ కొరకు నగదు బహుమతి అందజేత**



విజయనగరం టౌన్, అక్టోబరు 19, మేజర్ న్యూస్ : ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక సేవ, రాజకీయ అంశాలలో చురుకుగా ఉండే సిరమ్మ సమాజానికి నిరంతరం వార్తలు అందించే క్రమంలో నిజాయితీగా వృత్తినే దైవంగా భావించి, తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా కష్టపడే మీడియా మిత్రుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకున్నారు. ఈ సందర్భంగా, ఆమె ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన మీడియా సోదరులకు అండగా నిలుస్తూ, వారి ఆరోగ్య సంరక్షణ కోసం ముందుచూపుతో ఒక గొప్ప ఆలోచన చేశారు. ప్రతి ఒక్క మీడియా మిత్రుడికి హెల్త్ ఇన్సూరెన్స్ నిమిత్తం ఆమె ప్రత్యేకంగా నగదు బహుమతిని అందించారు. మీడియా సోదరుల ఆరోగ్యం పట్ల సిరమ్మ చూపిన ఈ ఆప్యాయత మరియు గొప్ప మనసు పలువురి ప్రశంసలు అందుకుంది.

# మా భూమి లోనికి అక్రమంగా ప్రవేశించిన వారిని శిక్షించాలి





**లక్కవరపుకోట, అక్టోబర్ 19 (మేజర్ న్యూస్) :** మండలంలోని గోల్డ్ స్టార్ జంక్షన్ వద్ద రెల్లి గౌరమ్మ పేట రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 34 / 4 సి లో గల తమకు చెందిన 30 సెంట్లు భూమిలోకీ అక్రమంగా గౌరమ్మ పేటకు చెందిన రెల్లి గేదెల అప్పన్న దొర రాము అనే వారు అక్రమంగా ప్రవేశించి అక్కడ వున్నా దుకాణాలు ద్వాంసం చేసి భూమిని చదును చేస్తున్నారు అని గత 15 ఏళ్లుగా ఈ భూమి లో అనుభవంలో ఉన్న భూ యజమాని చేబ్రోలు సోములమ్మ కుమారుడు కృష్ణమ్మ దొర తెలిపారు గత 30 ఏళ్లుగా ఈ భూమిపై తగాదా నడుస్తుందని ఈ భూమిని 1969 లో కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకొని సర్వహక్కులు పొందామని ఈ భూమిపై కన్నేసిన ఇదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అప్పన్న దొర ఏళ్లుగా ఈ భూమి నాది అంటూ గొడవకి రావడం తో కోర్టు ద్వారా ఇంజక్షన్ ఆర్డర్ తీసుకున్నామని అయినా ఈనెల 6వ తారీఖున ఎవరూ లేని సమయంలో దౌర్జన్యంగా ఈ స్థలం లో గల షాపులను కూల్చివే యడం తో పోలీసులు ఆశ్రయించామని అప్పటికి అక్కడ నుంచి వెళ్లిపోయిన అప్పన్న దొర వర్గీయులు మళ్లీ 18వ తేదీ ఉదయం కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందంటూ ఎటువంటి ఆర్డర్ చూపించకుండా పోలీసులు సహాయంతో మళ్లీ భూమిలోకి దౌర్జన్యంగా ప్రవేశించి మిగిలి ఉన్న షాప్ శిథిలాలను తొలగించి భూమిని చదును చేసే ప్రయత్నం చేశారని ఈ సందర్భంగా తాము ఎంత అడ్డుకునే ప్రయత్నం చేసిన కోర్టు ఆర్డర్ ఉన్నాదని చెప్పి పోలీసులు కూడా అప్పన్నదారు వర్గీయులకు సహకరించి మమ్మల్ని నిలువరించారని ఎంత కోర్టు ఆర్డర్ ఉన్నా ఆ ఆర్డర్ ను చూపించి సమయం తీసుకొని భూమిలో ప్రవేశించాలని ఇలా దౌర్జన్యం చేయడం ఎంతవరకు న్యాయమని దీనికి పోలీసులు కూడా సహకరించడం తమకు బాధ కలిగిస్తుందని ఆయన ఆదివారం విలేకరుల వద్ద వాపోయారు దీనిపై న్యాయపోరాటం చేస్తామని పోలీసులు తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని కృష్ణమ్మ దొర తెలిపారు అధికారులు స్పందించి ఈ సమస్య పై దర్యాప్తు చేసి ఉన్నత అధికారులు తమకు న్యాయం చేయాలి అని వేడుకుంటున్నారు ఈ సందర్భంగా వివాదం వున్నా స్థలం లో టెంట్ వేసి ఆదివారం నిరసన తెలిపారు.

## దీపావళి సామాన్ల విక్రయ దుకాణాలు వద్ద భద్రతా ప్రమాణాలు పాటించాలి : ఎస్సై



**లక్కవరపుకోట అక్టోబర్ 19 మేజర్ న్యూస్) :** ఆ మండలంలో దీపావళి సామగ్రి అమ్మే దుకాణాలు వద్ద భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఎల్ కోట ఎస్సై నవీన్ పడాల్ అన్నారు ఆదివారం ఆయన సంత పేట జంక్షన్ లో ఏర్పాటు చేసిన లైసెన్స్ షాపులను రెవిన్యూ అధికారులతో కలిసి ఎస్ ఐ తనికీ చేశారు నిబంధనలు ప్రకారం అగ్ని ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలి అని దీనికొరకు ఇసుక బకెట్లు ఫైర్ ఫైటింగ్ ఏక్విప్మెంట్ నీటి తోట్టెలు దగ్గర లో అందుబాటులో ఉంచాలి అని ఆలా లేక పోతే చర్యలు తీసుకుంటాను అని దుకాణ దారులకు హెచ్చరిక జారీ చేశారు దీపావళి లో టపాసులు కాల్చే తప్పుడు అప్రమత్తంగా ఉండాలి అని అగ్ని ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుని పండగని జరుపుకోవాలని అని ప్రజలకు ఎస్ ఐ సూచించారు ఈ తనికీలలో డిటి రమేష్ విఆర్ఓ గణేష్‌లు పాల్గొన్నారు.

## దీపావళి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి



**గుర్ల అక్టోబర్ 19 మేజర్ న్యూస్ :** దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎంపీపీ పొట్నూరు ప్రమీల, సన్యాసి నాయుడు దంపతులు ఆకాంక్షించారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ గుర్ల మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, నాయకులకు, కార్యకర్తలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. లక్ష్మీదేవి చల్లని చూపుతో అష్ట ఐశ్వర్యాలు సిద్ధించాలని కోరారు. దీపావళి అనేది చీకటి పై వెలుగు, అజ్ఞానం పై జ్ఞానం, చెడు పై మంచి విజయం సాధించిన పండుగ. ఈ పవిత్ర పండుగ సందర్భంగా ప్రతి ఇంటా ఆనందం, ఐశ్వర్యం, శాంతి, సౌభాగ్యం నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. మండల ప్రజలు దీపావళి పండుగను ఆనందంగా, పర్యావరణహితంగా జరుపుకోవాలని, ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని చెబుతూ పిల్లలను పటాసులకు దూరంగా ఉంచాలన్నారు.

## భోగాపురం వైకాపా నూతన కార్యవర్గం

**- మండల ఉపాధ్యక్షులుగా బైరెడ్డి ప్రభాకర రెడ్డి**



**భోగాపురం, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** భోగాపురం మండల వైకాపా నూతన కార్యవర్గాన్ని ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి విడుదల చేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ సూర్య నారాయణరెడ్డి తెలిపారు. మండల ఉపాధ్యక్షులుగా మాజీ జడ్పీటీసీ బైరెడ్డి ప్రభా కరరెడ్డి, పడాల భాను ప్రకాష్‌లను, ప్రధాన కార్యదర్శులుగా దాట్ల శ్రీనివాస రాజు, కిలారి వెంకటరమణ, వాసుపల్లి రెయ్యడు, అడపా ప్రసాదరావులను నియమించారు. కార్యదర్శులుగా ఎన్.నర్సినాయుడు, సి. ఆనందరావు, శీరపు గురునాధరెడ్డి, పి. రామకృష్ణ, కొల్లి రామమూర్తి సహా 24 మందిని సభ్యులుగా ఎంపిక చేశారు. అదనంగా నియోజకవర్గ యస్సీ సెల్ కన్వీనర్‌గా పచ్చిపాల గురునాధరావు, మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా శీరపు వంశీ రెడ్డిని నియమించినట్లు తెలిపారు.

## కాలుష్య రహిత దీపాలు జరుపుకోవాలి



**లక్కవరపుకోట, అక్టోబర్ 19 (మేజర్ న్యూస్) :** మండలంలో ప్రజలందరూ కూడా కాలుష్య దీపాలు జరుపుకోవాలని దీనికి తగ్గట్టుగా సాంప్రదాయప దీపాలను వెలిగించాలని కాలుష్యాన్ని వెదజల్లే మందు గుండు సామాగ్రి ఎక్కువగా వినియోగించరాదని కొట్యాడ ఉన్నత పాఠశాల ఎచ్ ఎం జామి అప్పలనాయుడు తెలిపారు పాఠశాలలో దీపావళి సంబరాలకు సంబంధించిన కార్యక్రమం విద్యార్థులతో నిర్వహించారు ఈ సందర్భంగా సాంప్రదాయ దీపాలను వెలిగించి దీపావళి ఎలా జరుపుకోవాలో విద్యార్థులకు తెలియజేసారు పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని దీనికి సంబంధించి ప్రతి ఒక్కరు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించే బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు దీపావళి రోజు మనం వినియోగించే దీపావళి టపాసులు ఇతర సామగ్రి కాల్చడం వలన వచ్చే కాలుష్యం అధికంగా ఉంటుంది అని వీటిని వినియోగించడం తగ్గించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## కాలుష్య రహిత దీపావళి పిలుపు: బ్రహ్మకుమారీస్

**బొబ్బిలి, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** బొబ్బిలి బ్రహ్మ కుమారీ రాజయోగ సేవా కేంద్రం లో మట్టి జ్యోతులను వెలిగించి కాలుష్య రహిత సమాజమే ధ్యేయంగా దీపావళి ని జరుపుకోవాలని , అజ్ఞానపు చీకట్లు ను పారద్రోలి విజ్ఞానపు వెలుగులు పంచే జ్ఞాన జ్యోతులను వెలిగించి సత్యమైన దీపావళి ని బ్రహ్మ కుమారీ సభ్యులు అందరూ జరుపుకుని ప్రకృతికి, సమస్త జీవరాశుల పరిరక్షణకు తోడ్పడతామని నేతితో మట్టి దీపాలను వెలిగించి ప్రతిజ్ఞ చేశారు . ఈ కార్యక్రమంలో బొబ్బిలి రాజయోగ సేవా కేంద్రం ఇన్‌ఛార్జ్ బి.కె. రాజేశ్వరి అక్కయ్య గారు మరియు బ్రహ్మ కుమారీ సభ్యులు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక ఆత్మ జ్యోతిని పరమాత్మ జ్యోతితో వెలిగించుకుని ఇతర ఆత్మ జ్యోతులను వెలిగించడమే సత్యమైన దీపావళి అని రాజేశ్వరి తెలియచేశారు. ఇలాంటి సత్యమైన దీపావళిని అందరూ ఆనందాలతో జరుపుకుని కాలుష్య రహిత పర్యవరణంను ఏర్పరచడం లో అందరూ భాగస్వాములు కాగలరని పిలుపును ఇచ్చారు.



## ఈ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపు కోట అక్టోబర్ 19 (మేజర్ న్యూస్) :** దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి నియోజకవర్గ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, నాయకులకు, కార్యకర్తలకు ఒక ప్రకటన ద్వారా దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమావాస్యనాటి కారు చీకటిని తొలగించడానికి, దీపాలతో వెలుగును నింపడం ఈ పండుగ సంప్రదాయమని, మనలోని అంధకారాన్ని తొలగించి జ్ఞాన జ్యోతులు వెలిగించాలన్నది దీనివెనుక ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతిఒక్కరి జీవితాల్లో సుఖః సంతోషాలు వెల్లివిరిసి , ఆ లక్ష్మీదేవి చల్లని చూపుతో అష్ట ఐశ్వర్యాలు సిద్దించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. దీపావళి అనేది చీకటి పై వెలుగు, అజ్ఞానం పై జ్ఞానం, చెడు పై మంచి విజయం సాధించిన పండుగ. ఈ పవిత్ర పండుగ సందర్భంగా ప్రతి ఇంటా ఆనందం, ఐశ్వర్యం, శాంతి, సౌభాగ్యం నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ప్రజలు దీపావళి పండుగను ఆనందంగా, పర్యావరణహితంగా జరుపుకోవాలని, ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి పనులు ఒక్క పూట పని, 200 రోజులు పని అలాగే 600 రూపాయలు ఇవ్వాలి

– వ్యవసాయ కార్మిక సంఘం 3 మండల మహాసభ డిమాండ్



**సీతానగరం, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ :** మండలం, బల్లకృష్ణ రాయిపురం లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ చినబోగిలలో పాపయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం కార్యదర్శి చందనపల్లి క్రిష్ణ మాట్లాడుతూ భూమి లేని నిరుపేద వ్యవసాయ కార్మికుల కోసం, ఆనాడు పుచ్చలపల్లి సుందరయ్య సంఘాన్ని స్థాపించారు. ఆనాటి నుండి నేటి వరకు వ్యవసాయ కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతున్నది,ఉపాధి హామీ పనులు 200 రోజులు కావాలని రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని సంఘం పోరాటం చేస్తుంది. ప్రతి కుటుంబానికి చౌక దుకాణాల ద్వారా బియ్యం,కందిపప్పు నూనె, పప్పులు, ఇతర నిత్యవసర సరుకులు సరఫరా చేయాలని,వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వ భూమిని,పేదలకు పంచాలని ఇలా అనేక పోరాటాలు వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాలు చేస్తుంది. వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని ఈనెల 22వ తేదీన పార్వతీపురంలో జరుగు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని,ఈ మండల మహాసభ సందర్భంగా పిలుపునిచ్చారు అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం సీతానగరం మండల కమిటీ ఎన్నుకున్నారు అధ్యక్షులుగా బోగిల పాపయ్య. కార్యదర్శిగా చందనపల్లి కృష్ణ, మండల కమిటీ సభ్యులుగా నక్క త్రినాథ, పి.చిన్నారావు, యం.నాగరాజు, బి.నారాయణ స్వామి, జి.మాలతి, యామలపల్లి సింహాచలం కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డి ఈశ్వరరావు, సీఐటీయూ నాయుకులు జి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

– చదవడం మాకిష్టం కార్యక్రమం

– గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూదనరావు



**గరుగుబిల్లి, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్య క్రమంను నిర్వహించారు.ఈసంద ర్భంగా చదవడం మాకిష్టం కార్య క్రమంతో పాటు విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు.అనంత రం శాఖా గ్రంథాలయం నిర్వాహ కులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యా ర్థులకు ఉపయోగపడే పలురకాల పుస్తకాలు ఉన్నాయని వీటిని చదువుకోవాలని కోరారు.పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయన్నారు.గ్రంథాల యములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వ హిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు ఆటలపోటీలు తోపాటు చదువుపై ఆసక్తి కలిగించేలా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు తెలిపారు.ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫక్రుద్దీన్ వెల్లడి – సైబర్ నేరం జరిగిన తర్వాత బాధపడిన ప్రయోజనంలేదు

– మన్యం జిల్లా ఎస్పి మాధవ్ రెడ్డి ఆదేశాలు మేరకు విస్తృత ప్రచారం





**గరుగుబిల్లి, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫకృద్దీన్ వెల్లడించారు. ఈమేరకు మండల పరిధిలోని ఎర్రన్నగుడి జంక్షన్ లోని వ్యాపార సంస్థల యజమానులతో సైబర్ నేరాలుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు అదేవిధంగా రహదారి ప్రమాదాల నివారణకు పాటించవల సిన నియ మాలపై తగు సూచనలు, సలహాలను అందజేశారు.పార్వతీ పురం మన్యం జిల్లా పోలీసు సూపరి టెండెంట్ ఎస్వి మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా సైబర్ నేరాలు జరిగిన తరువాత బాధపడే కన్నా నేరము జరగ కుండా ముందస్తు చర్యలు తీసుకోవడం మిన్న అని పేర్కొన్నారు. ఎర్రన్నగుడి జంక్షన్‌లోని షాపుల యజమానులు విధిగా షాపుల ముందు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రజలకు ఇబ్బందులు లేకుండా మరియు పర్యావరణానికి హాని కలగన విధం గా చెత్తను దూరంగా వేయాల్సి ఉందని షాపుల యజమానులకు ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్ సూచించారు. నేరాల నియంత్రణలో భాగముగా ఎర్రన్న గుడి జంక్షన్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసే విషయంపై షాపుల యజమానులతో చర్చించా రు.సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త విధానా లతో మోసాలకు పాల్పడుతున్నా రని తెలిపారు.ప్రస్తుత ప్రపంచంలో సైబర్ నేరగాళ్ళు ప్రజలను మోసం చేయ డానికి ఫేక్ లోన్ యాప్ ల ద్వారా సామాజిక మాధ్యమాలలో లింకుల ను పంపి ఇన్వెస్ట్మెంట్ చేయాలని నమ్మిస్తున్నారని ఈమేరకు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉంటూ మీ చుట్టు పక్కల వారిని కూడా జాగ్రత్త పరచాలని కోరారు. త్వరగా డబ్బు సంపాదించు కోవాల ని అత్యాశకు వెళ్లి మోసపోవద్దని ఈసందర్భంగా ఎస్ ఐ.షేక్ ఫకృద్దీన్ కోరారు.ముఖ్యంగా గ్రామాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏ గ్రామంలోనైనా అపరిచిత వ్యక్తులు సంచరిస్తే తక్షణమే పోలీసు వారికి సమాచారాన్ని అందించాలని పేర్కొన్నారు. అదే విధంగా ప్రజలు వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలుప వద్దని, ఏ అధికారులు ఫోన్లో వ్యక్తిగత సమాచారం అడగరని ,ఎవరైనా గాని బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నాము వ్యక్తి గత వివరాలుగాని ఓటిపి తెలపమని అడిగితే అటువంటి సమాచారము చెప్పొద్దని ఎస్ ఐ షేక్ ఫకృద్దీన్ వెల్లడించారు. ఈ సమావేశంలో కానిస్టేబుల్ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నవంబర్ నెలాఖరుకు సీతానగరం వంతెన ప్రారంభిస్తాం

– ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలోనే పెండింగ్ ప్రాజెక్టులన్ని పూర్తవుతాయి – ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక సదుపాయాన్ని కల్పిస్తాం

– సీతానగరం వంతెన పన్నును పరిశీలించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**సీతానగరం అక్టోబర్ 18 మేజర్ న్యూస్ :** ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న సీతానగరం కొత్త వంతెన నిర్మాణ పనులు ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో దాదాపు పూర్తి కావచ్చని, ఈ ఏడాది నవంబర్ నెలాఖరు నాటికి ప్రారంభించడం జరుగుతుందని పార్వతీ పురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. ఆదివారం సీతానగరం నూతన వంతెన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన వివిధ ప్రాజెక్టుల పనులన్నీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి చేయడం జరుగుతుందని, అందులో భాగంగానే మన సీతానగరం వంతెన నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ సీతానగరం బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేసింది అప్పటి తెలుగుదేశం ప్రభుత్వమే అని, తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ ఐదేళ్లలో ఒక్క చిన్న పని కూడా చేసిన దాఖలాలు లేవని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పనులకు శ్రీకారం చుట్టిందని అన్నారు. అయితే ఈ బ్రిడ్జి పనులు ఈ పాటికే పూర్తి కావాల్సి ఉందని, అయితే కొన్ని వర్షాభావ పరిస్థితుల వల్ల పనులు జరగడంలో చాప్యం జరిగిందని, నవంబర్ నెలాఖ రుకు ఈ వంతెన పూర్తి కావస్తుందని, ఆ దిశగా చర్యలు చేపట్టడం జరుగు తుందని అన్నారు.

అలాగే పెదాంకలం నుంచి బూర్జకు బ్రిడ్జి నిర్మాణానికి ప్రపోజల్ పెట్టామని, దీనికి ఆరు కోట్ల రూపాయలతో నిర్మించేందుకు అనుమతులు వచ్చాయని, ఈ పనులు కూడా త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. అలాగే నియోజవర్గంలో ఏ గ్రామానికి అయితే రోడ్డు, కాలువ లేదో అటువంటి గ్రామాలను గుర్తించి పూర్తిస్థాయిలో రోడ్లు, కాలువలు, చిన్నచిన్న వంతెనలు నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు కావాల్సిన ప్రతి మౌలిక సదుపాయాన్ని అందించే బాధ్యత తీసుకున్నారని, మీరంతా సహకరిస్తే మీ సమస్యలన్నీ పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.

ఎమ్మెల్యే తో పాటు సీతానగరం మండల తెలుగుదేశం పార్టీ నాయకుల రౌతు వేణుగోపాల్ నాయుడు. కంకణపల్లి అరవింద్. పైల నాగభూషణ్. పెంట సత్యం. కొల్లి సురేష్. బలగ శీను . చిరంజీవి. సాల హరిబాబు.శ్రీధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాణసంచాతో జాగ్రత్తలు తప్పనిసరి : డాక్టర్ జగన్ మోహన్



**పార్వతీపురం/సీతానగరం,అక్టోబర్19 మేజర్ న్యూస్ :** బాణసంచా ఉపయోగిస్తున్నపుడు పాటించా ల్సిన జాగ్రతలపై అవగాహన తప్పనిసరి అని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు హితవు పలికారు. సోమవారం దీపావళి పండుగ సందర్భంగా ఆరోగ్యపరమైన జాగ్రత్తలతో పాటుగా బాణా సంచా ఉపయోగిస్తున్నపుడు పాటించా ల్సిన భద్రతా చర్యలపై ఆయన సూచనలు చేశారు. టపాసులు కాల్చే సమయంలో ముఖ్యంగా కళ్ళకు తగు రక్షణ ఉండాలని, వాటి నుండి వచ్చే హానికర వాయువులు పీల్చకుండా జాగ్రత్త పడాలన్నారు. శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నవారు,హృద్రోగులు బాణసంచాకు దూరంగా ఉండాలని సూచించారు. పిల్లల చెంతనే పెద్దవాళ్ళు ఉండాలని, అందుబాటులో బకెట్లతో నీరు, ఉంచుకోవాలన్నారు. ప్రథమ చికిత్స కిట్,వైద్య సేవల ఫోన్ నంబర్స్ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. సాధ్యమైనంత వరకు ఇంటి ప్రాంగణాల్లో పేలుడుతో కూడిన క్రాకర్స్ ఉపయోగించకపోవడం మంచిది. సగం కాలిన క్రాకర్స్‌ను నీరు లేదా పొడి ఇసుకతో ఆర్పి వేయాలన్నారు. వదులుగా ఉండే దుస్తులు ధరించవద్దు. బాణాసంచా కాల్చే ముందు చుట్టూ ఉన్న పరిసరాలను ఒకసారి గమనించాలన్నారు. తగు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యకర, ఆనందమైన దీపావళి జరుపుకోవాలని కోరారు.

# మీ సమస్యను పరిష్కరిస్తా.. మీ కష్టాన్ని తీరుస్తా

## రజక సేవా సంఘం సమావేశంలో మాట్లాడిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

## రజక సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయచంద్ర

## వైసీపీకి చెందిన 50 రజక కుటుంబాలు టిడిపిలో చేరిక




**పార్వతీపురం, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రజకులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అదే స్ఫూర్తితో రజకుల సమస్యలను పరిష్కరిస్తానని, రజకులకు అండగా నిలుస్తానని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. ఆదివారం కొత్త బెలగాంలో శ్రీ సాయి దుర్గ రజక సేవా సంఘం సభ్యులు నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా రజక సేవా సంఘం కమిటీ హాలు భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ మేరకు వైసీపీకి చెందిన 50 రజక కుటుంబాలు ఎమ్మెల్యే విజయచంద్ర సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి రజకులకు మహోన్నత నేత స్వర్గీయ నందమూరి తారక రామారావు అనేక సముచిత స్థానాలను కల్పించారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదే స్ఫూర్తితో ముందుకెళ్తూ రజకులకు చట్టసభల్లో సముచిత స్థానాన్ని కల్పించిన గొప్ప వ్యక్తి అయ్యారని అన్నారు. మొట్టమొదటిసారిగా రజక మహిళను అసెంబ్లీకి పంపించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. మీరు కోరుకున్న విధంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అనుమతులు తెప్పించానని, ఈ నిర్మాణానికి సంబంధించి అయ్యే ఖర్చుల్లో భాగంగా నా వంతు సహాయంగా లక్ష రూపాయలు విరాళం అందించడం జరుగుతుందన్నారు. రజక సామాజిక వర్గమంతా తమ కమ్యూనిటీని ఎస్సీ జాబితాలో చేర్చాలని గతంలో ప్రభుత్వాన్ని కోరారని, ఈ విషయంపై నేను సాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం రజకులకు ఎప్పుడు అండగా ఉంటుందని, గతంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రతి రజకునికి వృత్తిపరమైన ఉపకరణాలను సబ్సిడీపై అందించడం జరిగిందని, ప్రస్తుతం కూడా ఆ విధంగా అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఒక్క రజక సామాజిక వర్గంతో పాటు ప్రతి సామాజిక వర్గానికి ఒక కమిటీ హాల్ ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అది త్వరలోనే నెరవేరుతుందని అన్నారు. ఇప్పుడు ఈ రజక సేవా సంఘం భవన శంకుస్థాపనకు వచ్చానని, మరల త్వరలోనే ఈ భవన ప్రారంభోత్సవానికి విచ్చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక కౌన్సిల్ సభ్యులు, ప్రజలు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# డివిజన్ స్థాయి వాలీబాల్ పోటీలకు భోగాపురం వేదిక

## – జిల్లా స్కూల్ గేమ్స్ అండర్ 17 విద్యార్థులు



**భోగాపురం, అక్టోబర్ 19: మేజర్ న్యూస్ :** జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న విజయనగరం డివిజన్ స్థాయి అండర్ -17 బాల బాలికల వాలీబాల్ పోటీలు నిర్వహించేందుకు భోగాపురం వేదిక కానుందని భోగాపురం మండల క్రీడా కోఆర్డినేటర్ ఎస్ నాగన్న తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విశాలమైన క్రీడా మైదానంలో ఈనెల 21న జరుగునున్నాయి. ఈ పోటీలలో 11 మండలాలు భోగాపురం, డెంకాడ, పూసపాటిరేగ, విజయనగరం, గంట్యాడ, బొండపల్లి, ఎల్.కోట, ఎల్. కోట, వేపాడ, జామి, కొత్తవలస పాల్గొంటాయి. ఇందులో ఎంపిక అయిన బాలబాలికలు ఈ నెల 22న జరగనున్న జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారు.

# పాఠకులారా..గ్రంథాలయానికి రండి..!



**తెర్లాం, అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** పాఠకులారా గ్రంథాలయానికి రండి..వచ్చి పుస్తక పఠనం చేయాలని గ్రంథాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక గ్రంథాలయంలో చదవడం మాకు ఇష్టం అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు భగవద్గీత శ్లోక పోటీలు నిర్వహించారు.అలాగే భాగవత రామాయణ మహా గ్రంధాల గురించి అవగాహన కల్పించారు. పాఠ్య పుస్తకాలు సమకూర్చి ఇంగ్లీష్ భౌతిక శాస్త్రం రసాయనిక శాస్త్రం వంటి పుస్తకాలను అందించారు. తెలుగు నిఘంటు వు తో పాటు శ్రీకృష్ణుని చరిత్ర పుస్తకాలని అందించి చదివి వినిపించారు. కార్య క్రమంలో ఆయన తో పాటు పాఠకులు విద్యార్థులు పిల్లలు ఉన్నారు.

# గూగుల్ ఒప్పందంతో విప్లవాత్మక మార్పులు

## అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి సత్తిబాబు

## దేశంలోనే తొలి గూగుల్ ఏఐ హబ్...ఎంపీటీసీ ద్వారపురెడ్డి సత్తిబాబు



**గరుగుబిల్లి ,అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులకు ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ ఒప్పందముతో విప్లవాత్మక మార్పులు రానున్నాయని అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ సత్తిబాబు అన్నారు.మండల పరిధిలోని చిలకాం గ్రామంలో ఆదివారం మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్తును మలుపు తిప్పే అతి పెద్ద ప్రాజెక్టుకు గూగుల్ తో ఒప్పందం కుదుర్చుకోవడం శుభ పరిణామమని అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) పేర్కొ న్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై నమ్మకంతో పలు కంపెనీలు సంస్థలు తమ పెట్టుబడులను పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని ఈసందర్భంగా అరకు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారా యణ (సత్తిబాబు) పేర్కొన్నారు. విశాఖలో దేశంలోనే ఐటి దిగ్గజ సంస్థ గూగుల్‌తో తొలి గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుకు ఢిల్లీలో ఒప్పందం కుదుర్చుకోవడం శుభ పరిణామం అని తెలిపారు. విశాఖపట్నంలో దేశంలోనే తొలి కృత్రిమ మేధస్సు (ఏ1) కేంద్రాన్ని "గూగుల్ ఏఐ హబ్" పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

దేశంలోనే అతి పెద్ద డేటా సెంటర్ సిటీగా విశాఖపట్నం మారుతుంద న్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తే ఎంతటి అద్భుతాలు సాధించవచ్చు ఈప్రాజెక్టు ద్వారా స్పష్టమవుతోందన్నారు. గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటు చేయడం వల్ల ఉత్తరాంధ్రలో అభివృద్ధి నూతన యుగం ప్రారంభమైంది అన్నారు. ప్రపంచ పటంలో విశాఖకు కొత్త గుర్తింపు దక్కిందని పేర్కొన్నారు. గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటు చేయడం వల్ల దాదాపుగా 1.88 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు టెక్నాలజీ ఉద్యోగాలు అభివృద్ధి కేంద్రంగా విశాఖ రూపుదిద్దుకోనిందని వెల్లడించారు.దీనివల్ల ఈ ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందుతుందని చెప్పా రు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాంకేతిక దృష్టితోనే ఆంధ్రప్రదేశ్ కు గూగుల్ లాంటి మహా సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయన్నా రు.రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని తెలిపారు.ఈసమా వేశంలో మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మ ఉన్నారు.

# పరమ పవిత్రం...కార్తీకం

## - ప్రముఖ జ్యోతిష్య ప్రవీణ వివిఎస్ఎల్ఎన్ శర్మ - ఈనెల 22వ తేదీ నుంచి కార్తీక మాసం ప్రారంభం

## - శివకేశవులకు, కార్తికేయుడికి ప్రీతికరమైన మాసం"కార్తీక మాసం"




**గరుగుబిల్లి,అక్టోబర్ 19, మేజర్ న్యూస్ :** దీపావళి మొదలుకొని కార్తీకమాసం పూర్తయ్యే వరకు భక్తిశ్రద్ధలతో చేసే దీపారాధనలు, ఉపవాస దీక్షలు,లక్ష్మీదేవి పూజలు, హరిహరుల నామస్మరణలు ఇలా ఎక్కడ చూసినా పండగ వాతావ రణం కనిపిస్తుంది...మరి వీటన్నింటి వెనుక ఉన్న అంతరార్థంను శ్రీ వేమకోటి జ్యోతిష్యాలయంకు చెందిన జ్యోతిష్య ప్రవీణ, వాస్తు ఆచార్య,సంఖ్యాశాస్త్ర విశారద సువర్ణ ఘంటా కంకణ ధారణ సన్మా న గ్రహీత వేమకోటి సుబ్బలక్ష్మీనర సింహాశర్మ భక్తులకు ఉద్బోధించారు.దీపావళి అమావాస్య తరువాత నుంచి మొదలయ్యే కార్తీక మాసము శివకేశవులకు, కార్తికేయుడికి ప్రీతికర మైన మాసముగా పరిగణిస్తారు.ఈనెలలో చేసే స్నానాలు దీపారాధనలు ఉపవాస దీక్షలకు విశేషమైన ఫలితం ఉంటుందని జ్యోతిష్య ప్రవీణ వేమకోటి సుబ్బలక్ష్మీనరసింహాశర్మ భక్తులకు తెలియజేశారు.కార్తీకమా సంలో సూర్యోదయానికి ముందు సూర్యాస్తమయం తరువాత తులసి కోట వద్ద దీపాలను వెలిగిస్తూనే పరమేశ్వరుడిని పూజిస్తారు.విష్ణు సహస్రనామాలను భక్తులు పఠి స్తారు.ముఖ్యంగా కార్తీక సోమవారా ల్లో పరమేశ్వరుడికి చేసే అర్చనలు అభిషేకాలు చూసి తరించాల్సిందే వీటితోపాటు వంశాభివృద్ధి కోసం నాగేంద్రుడుని నాగుల చవితి రోజున ఆరాధిస్తారు.ద్వాదశినాడు తులసి కి-విష్ణు స్వరూపంగా భావించే ఉసిరి మొక్కకు కలిపి తులసి కళ్యాణం చేస్తారు.ముఖ్యంగా కార్తీక మాసంలో చేసే ప్రతీ పని వెనుక ఆరోగ్య రహ స్యం ఉంది.ఇతర మాసాలతో పోలిస్తే కార్తీకమాసంలో రాత్రుల వ్యవధి ఎక్కువ అతిగా తింటే అజీర్ణముతో పాటు ఇతర సమస్యలు ఎదురు కావచ్చనే ఉద్దేశంతో మన పూర్వీకులు ఉపవాస దీక్షను ఆచరణలోకి తెచ్చారు.అయితే గర్భిణీలు పిల్లలు విద్యార్థులు అనారోగ్యంతో బాధ పడేవారు కాయకష్టం చేసే వాళ్ళు ఉపవాసం చేయకూడదని శాస్త్రాలు చెబుతున్నాయని వి ఎస్ ఎన్ ఎల్ శర్మ వెల్లడించారు.కార్తీక మాసంలో సోమవారం నియమాలు పాటించి ఉదయం అంతా ఉపవాసం ఉండి సాయంకాలం శివాలయంకు వెళ్లి శివునికి మారేడు పత్రితో పూజ చేయడంతో పాటు గంగాజలంతో అభిషేకం చేసిన అనంతరం సాత్విక ఆహారమును తీసుకోవాలని జ్యోతిష్య ప్రవీణ వి ఎస్ ఎల్ ఎన్ శర్మ తెలియజేశారు.ఇలా చేయడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు శరీరంలో ఉష్ణోగ్రత తగ్గుతుందన్నారు.కార్తీకమాసంలో స్వయంపాక దానాలు,వస్త్రధానాలు చేసి అత్యంత పుణ్యఫలమును పొందాలని వి ఎస్ ఎల్ ఎన్ శర్మ భక్తులకు తెలియజేశారు. ఈనెల 22వ తేదీ నుంచి కార్తీక మాసం ప్రారంభమవుతుందని తెలిపారు.

# గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట

**- 97 కేజీలు గంజాయి స్వాధీనం**

**- వాహన తనిఖీల్లో వెలుగు చూసిన వైనం**

**- లక్షా 7 వేల 9 వందలు నగదు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**: చింతపల్లి ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా**

**చింతపల్లి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** ఏజెన్సీలో గంజాయి అక్రమ రవాణాను అరిక ట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని చింతపల్లి ఏ ఎస్పీ నవజ్యోతి మిశ్రా అన్నారు. ఈ మేరకు స్థానిక సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో ఆదివారం ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా చింతపల్లి మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని బెన్నవరం పంచాయతీ గొడ్డు గుర్రాల మెట్ట ప్రాంతంలో చింతపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ వినోద్ బాబు సూచనలతో అన్నవరం ఎస్. ఐ. వీరబాబు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారన్నారు. ఈ క్రమంలో ఇరువురు వ్యక్తులు ద్విచక్ర వాహనాల పై అటుగా ప్రయాణిస్తుండడం తో వారిని ఆపి, వారి పూర్తి వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. కొంతసేపటి తర్వాత ఎర్టిగా కారు, టాటా ఏస్ వ్యాన్ అటుగా వస్తుండడంతో వాహన తనిఖీ లలో భాగంగా వాహనాలను నిలుపుదల చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో కారు, టాటా ఏస్ వ్యాన్ వాహనాలపై అనుమానం రావడం తో వాటిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, టాటా ఏస్ వ్యాన్ వాహనం అడుగు భాగంలో గంజాయి ని ఉంచి, అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. సుమారు 97 కేజీల గంజాయి ఉన్న ట్లు గుర్తించామన్నారు. దీంతో అక్రమ రవాణా తో సంబంధం ఉన్న ఏ పి 31 టి ఎఫ్ 5783 నెంబర్ గల టాటా ఏసీ వ్యాన్ తో పాటు టి ఎస్ 16 ఈ టి 69 83 నెంబర్ గల ఎర్టిగా కారును స్వాధీనం చేసు కోవడం జరిగిందన్నారు. అదే క్రమంలో నాలుగు చక్రాలు వాహనాలకు ముందు ద్విచక్ర వాహనదారులు పైలెట్లుగా వ్యవ హరిస్తూ.ఆ ప్రాంతంలో పోలీసులు ఎవరైనా ఉన్నారా? లేదా,? అనే విషయాల పై రెక్కి నిర్వహించారన్నారు. దీంతో పట్టుబడిన వారి నుంచి పూర్తి వివరాలు సేకరించగా మన్య ప్రాంతం నుండి మైదాన ప్రాంతానికి అక్రమంగా గంజాయి తరలిస్తున్నారన్న విషయం వెలుగు చూసిందన్నారు. ఈ సందర్భంగా వాహనాలలో అక్రమంగా రవాణా చేస్తున్న 97 కిలోల గంజాయి తో పాటు రవాణా కు కారణమైన మూడు ద్విచక్ర వాహనాలు, రెండు నాలుగు చక్రాల వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. అదే విధంగా సంఘటనకు సంబంధించి లక్ష 7 వేల 9 వందల రూపాయల నగదు ను, 8 మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. స్వాధీనం చేసుకున్న సుమారు 97 కేజీల గంజాయి విలువ బహిరంగ మార్కెట్లో సుమారు పది లక్షల రూపాయలు వరకూ ఉంటుందన్నారు. ఈ



మేరకు అక్రమ రవాణాకు కారణమైన తొమ్మిది మందిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఏడుగురిని అదుపులోకి తీసు కున్నట్లు చెప్పారు. ఇరువురు పరారీలో ఉన్నారని, వీరి కోసం గాలింపు చర్యలు చేపట్టామని, వారిని కూడా త్వరలోనే అరెస్టు చేయడం జరుగు తుందన్నారు. ఇదిలా ఉండగా పట్టుబడిన వారిలో నలుగురు తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా ప్రాంతానికి చెందినవారు గా గుర్తించామన్నారు. ఇరువురు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వారు కాగా, మరో ముగ్గురు చింతపల్లి మండలానికి చెందిన వారుగా గుర్తించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మన్యం ప్రాంతం నుండి మైదాన ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకోవడంలో చాక చక్యంగా వ్యవహరించడంతో పాటు విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన చింతపల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ వినోద్ బాబు, అన్నవరం ఎస్ ఐ వీరబాబు బృందాన్ని చింతపల్లి ఏ. ఎస్ పి. నవ జ్యోతి మిశ్రా అభి నందించారు. ఈ కార్య క్రమంలో చింతపల్లి ఎస్ ఐ వి వెంకటేశ్వర రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షంతో జలమయమైన ఆనంద నగర్ కాలనీ



**పాయకరావుపేట, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట పోలీస్ స్టేషన్ వెనకాల ఉన్న ఆనంద్ నగర్ కాలనీ శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పూర్తిగా జలమయమైంది. వర్షపు నీరు పోయే మార్గం లేకపోవడంతో రోడ్లు మునిగిపోయి ఇళ్లల్లోకి నీరు చేరడంతో ఆ ప్రాంతవాసులు నానా అవస్థలు పడ్డారు. ప్రధానంగా కల్వర్టులు పాతవై కుంగిపోవడం, డ్రైనేజ్ కాలువలు సరిగ్గా లేకపోవడంతో నీరు పోయే మార్గం లేక వర్షం పడినప్పుడల్లా ఈ ప్రాంతం ముంపుకి గురవుతుంది. అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి నూతన కల్వర్టులు,కాలువలు నిర్మించి సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## జనసైనికులు స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి



**దేవరాపల్లి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు జనసైనికులు సిద్ధం కావాలని, కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పని చేయాలని జనసేన పార్టీ మాడుగుల నియోజకవర్గ పాయింట్ అఫ్ కాంటాక్ట్ రాయపురెడ్డి కృష్ణ, దేవరాపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గొర్రుపోటు రామూర్తి నాయుడులు పిలుపు నిచ్చారు. ఆదివారం దేవరాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలొ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను దశల వారీగా నెర వేరుస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సారధ్యంలో రాష్టం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. ప్రభుత్వ పధకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

## లాంగ్వేజ్ పండిత్ అప్ గ్రేడేషన్ కు ఆర్థిక శాఖ ఆమోదం



**డుంబ్రిగుడ, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న లాంగ్వేజ్ పండిట్ అప్ గ్రేడేషన్ కు సంబంధించిన ఫైల్ కు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపిందని గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు రేగం సూర్యనారాయణ, శేషగిరి తెలిపారు. ఆమోదం తెలిపినందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికు వారు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలపట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఆర్థిక ఆమోదం లభించిన తరుణంలో లాంగ్వేజ్ పండిట్ టీచర్స్ వ్యాయామ ఉపాధ్యాయుల అప్ గ్రేడేషన్ కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఆదేశాలు జారీ చేసి ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రిని కోరడం జరిగిందన్నారు. మంత్రిగారు సానుకూలంగా స్పందించి త్వరలోనే పదోన్నతులు పొందుతారని విద్యార్థుల పట్ల, వృత్తిలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న తెలుగు, హిందీ భాషా పండితులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న భాష పండిట్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి రూ. 7.20 కోట్లు మంజూరు

**: స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**

**నర్సీపట్నం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా మాకవరపాలెం మండలంలో రెండు కీలక రహదారుల పునరుద్ధరణకు రూ. 7.20 కోట్లు మంజూరు చేసిందని గౌరవ శాసనసభాపతి, స్థానిక చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఆదివారం స్పీకర్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా ఈ నిధులు విడుదలయ్యాయని, ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.



**- మంజూరైన రహదారుల వివరాలు**

కైలాసపట్నం నుండి రాచపల్లి రోడ్డు వయా చౌడువాడ, నగరం, కోడూరు మీదుగా ఉన్న రహదారి పునరుద్ధరణకు రూ. 4.60 కోట్లు మంజూరయ్యాయి. మాకవరపాలెం మండలం కొండలగ్రహారం జంక్షన్ నుండి రోలుగుంట వయా లచ్చన్న పాలెం కుసర్లపూడి వరకు ఉన్న రహదారికి రూ. 2.60 కోట్లు కేటాయించారు. ఈ రెండు పనులకు కలిపి మొత్తం రూ. 7.20 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని స్పీకర్ తెలిపారు.

## మానవతా విలువల పరిరక్షణే ధ్యేయంగా ‘సుపధ’ సేవలు

**దేవరాపల్లి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** సంస్కృతి సంప్రదాయ విలువల పరిరక్షణ దిశగా ప్రణాళిక బద్ధంగా విద్యార్థినీ విద్యార్థులకు ప్రతి ఏడాది సుపధ ప్రతిభా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని సుపధ వ్యవస్థాపకులు యు వి ఎస్ రాజు అన్నారు. ఆదివారం దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మాతృభాష సాంస్కృతి సంప్రదాయ, మానవతా విలువల పరిరక్షణ కోసం సుపధ ప్రతిభా పరీక్ష నిర్వహించడం జరిగింది. దేవరాపల్లి మండల స్థాయిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత స్థాయిలలో పద్య పఠనం, శ్లోక పఠనం, గేయాలు, వ్యాసరచన, శ్రీకృష్ణ చరితామృతం, ప్రశ్నోత్తర రామాయణంపై నిర్వహించారు. ఈ పోటీలలో 18 పాఠశాలల నుండి 391 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సుపధ వ్యవస్థాపకులు మాట్లాడుతూ సుపధ స్వచ్ఛంద సేవా సంస్థ గత 22 సంవత్సరాలుగా మానవతా విలువల పరిరక్షణ ధ్యేయంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. అంతకుముందు ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఎల్ సత్యనారాయణ, ఏవీఎస్ ప్రకాశం విద్యార్థులలో మానవతా విలువల గురించి వివరించారు. నిర్వాహకులకు, ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. సుపధ స్థానిక నిర్వహకులు కె. శ్రీనివాస్, బివి దేముళ్ళు, వై. ఉదయ్ కుమార్, త్రినాథ్, సిహెచ్ సూర్యనారాయణ, డి. దేముడు, ఎం. రమేష్, జి. చిన్నం నాయుడు, నాగ కరుణ, సిహెచ్ రాజా, లోవరాజు, ఇట్లా నారాయణరావు ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించారు.



# బాణాసంచా అమ్మకాల్లో జాగ్రత్తలు పాటించాలి

**– అనకాపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నాగేశ్వరరావు**

**అనకాపల్లి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో బాణాసంచా అమ్మకాలు సందర్భంగా జిల్లా ఫైర్ ఆఫీసర్ వెంకటరమణ ఆదేశాల మేరకు అనకాపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పీ.నాగేశ్వరరావు అద్యక్షతన సిబ్బంది ఆదివారం విక్రయదారులకు భద్రతా ప్రమాణాలు, స్టాల్ ఏర్పాటులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. స్టేడియంలో మొత్తం 44 స్టాల్స్ నిర్వాహకులకు క్షుణ్ణంగా తెలియజేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఫైర్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**– వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు**

**: మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్**

**శ్రీకాకుళం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దీపావళి పండుగ సందర్భంగా, శ్రీకాకుళం జిల్లా ప్రజలందరికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన తన కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో, ఈ దీపాల పండుగ ప్రతి ఒక్కరి జీవితంలోనూ నూతన కాంతులను, సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. చీకట్లను పారద్రోలి, వెలుగులను స్వాగతించే దీపావళి పర్వదినం, ప్రజల జీవితాల్లో కూడా సుఖ సంతోషాలు, సిరి సంపదలు, ఆరోగ్యం, శాంతిని తీసుకురావాలి అని శ్రీ కృష్ణ దాస్ వారు పేర్కొన్నారు. అలాగే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, జిల్లా అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం అందరూ సురక్షితంగా, ఉల్లాసంగా ఈ పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు.



# వై ఎం సి ఏ ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు



**నరసన్నపేట, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని క్రికెట్ సబ్ సెంటర్ వద్ద వై ఎం సి ఏ ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి వేడుకలను క్రికెట్ క్రీడాకారులు అభిమానులు నిర్వహించుకున్నారు. వైఎంసీఎ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు క్రీడాకారులతో దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు. దీపావళి వెలుగులు అందరి జీవితాల్లో వెలుగు నింపాలని, క్రీడాకారులు దివ్యమైనటువంటి వెలుగులతో క్రీడల్లో రాణించి ఉత్తమ భవిష్యత్తును పొందాలని, ప్రజలందరికీ దీపావళి వెలుగులు నింపాలని కాంక్షిస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆపదలో శక్తి యాప్ తో ఆసరా

**: శక్తి టీం ఏ ఎస్ ఐ అరుణ కుమారి**




**శ్రీకాకుళం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం ఆర్టీసీ ప్రాంగణంలో శక్తి టీం 1 ఏ ఎస్ ఐ అరుణ కుమారి ఆధ్వర్యంలో శక్తి టీం సభ్యులు ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శక్తి యాప్ ఉపయోగాలు వినియోగంపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ప్రయాణికులచే శక్తి యాప్ డౌన్లోడ్ చేయించి యాప్ లోని టోల్ ఫ్రీ నెంబర్ల పనితీరు, వివరాలను తెలియజేసి ఆపద సమయంలో ఆదుకునే విధానంపై అవగాహన కల్పించారు. ప్రతి మహిళా చరవాణిలో శక్తి యాప్ తప్పనిసరిగా ఉండాలని, శక్తి యాప్ తో ఆపద సమయంలో రక్షణ లభిస్తుందని ఏఎస్ఐ అరుణ్ కుమారి తెలియపరిచారు. కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా నరకాసురుని వద కార్యక్రమం



**అనకాపల్లి ప్రతినిధిబీ, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** నరకాసురుని వధ కార్యక్రమాన్ని నిర్వహించి దీపావళి పండుగ సందర్భాన్ని చాటి చెప్పడాన్ని అభినందిస్తున్నామని జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రామ్కీ అన్నారు. దీపావళి సందర్భంగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆశీస్సులతో ఆదివారం రాత్రి శ్రీ బాల గణపతి సేవా సమితి, శివరాధ్య ఆశ్రమం గవరపాలెం వారి సౌజన్యంతో కర్రీ రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నరకాసుని వధ కార్యక్రమం నిర్వహించగా దీనిలో ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సాంస్కృత కార్యక్రమాలు నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు రామ్కీ చేతుల మీదుగా బహుమతులు అందజేసి, మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి అత్యంత ఘనంగా చేయడం గొప్ప విషయంగా భావిస్తున్నానని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన కర్రీ రామకృష్ణ కి అభినందనలు తెలిపి తదనంతరం నరక చతుర్దశి సందర్భంగా మందు గుండు సామగ్రి తో పాటు నరకాసుని వద సుమారు 15 అడుగుల బొమ్మను కాల్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు ప్రజలు పాల్గొని వీక్షించారు.

# ఆప్సా ఆధ్వర్యంలో ప్రతిభకు ప్రోత్సాహం

**– విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులకు సత్కారం**

**– ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**






**నరసన్నపేట, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండే విద్యలో రాణించగలిగితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించడం జరుగుతుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఆదివారం నరసన్నపేట ఒక ప్రైవేట్ కళ్యాణ మండపంలో ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ( ఆప్సా) ఆధ్వర్యంలో మార్చి 2025 పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. శ్రీకాకుళం జిల్లా అన్ని మండలాలలోని ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆప్సా రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు, ఆప్సా రాష్ట్ర చీఫ్ ఆర్గనైజర్ వి. సుందరామ్, స్టేట్ గౌరవ అధ్యక్షులు మెట్ట జనార్ధన్ రావు, జిల్లా అధ్యక్షులు కె. అప్పలాచార్యులు, కార్యదర్శి ఈగల వేణుగోపాలరావు, జిల్లా ఆప్సా ప్రతినిధులు, నరసన్నపేట ఆప్సా కార్యవర్గ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో విద్యా బోధన చేస్తూ ఎంతోమంది విద్యార్థుల భవితకు బంగారు బాటన వేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రైవేటు పాఠశాలలకు కూడా తల్లికి వందనం మంజూరు చేయడం కూటమి ప్రభుత్వం విద్యకు ఇస్తున్న ప్రాధాన్యమని, ప్రైవేటు పాఠశాలలు, కార్పొరేట్ స్థాయి బోధన అందిస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నాయని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది విద్యార్థులకు ఘనంగా సత్కరించారు. నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు, శ్రీకాకుళం జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు ఉపాధ్యాయులు, కార్యక్రమంలో పాల్గొన్నారు. అప్సా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నరసన్నపేట ఆప్సా సంఘ ప్రతినిధులు బాధ్యతలు నిర్వహించారు.



**అచ్చుతపురం, అక్టోబర్ 19, మాజీర్‌న్యూస్:** విశాఖ.సింహాచలం శ్రీ వరహ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకుని ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆలయ కమిటీ వారు ఆహ్వానించి దర్శించుకుని వేద పండితులతో ఆశీర్వాదం స్వీకరించిన అర్చకులుచే ప్రత్యేక పూజలు నిర్వహించారుప్రసాదాన్ని స్వీకరించారు.

# అక్టోబరు 21 నుండి 31 వరకు పోలీసు అమర వీరుల స్మారకోత్సవాలు

: ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి

**శ్రీకాకుళం, అక్టోబర్ 19 మేజర్‌న్యూస్:** పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతీ ఏటా నిర్వహించే పోలీసు అమర వీరుల స్మారకోత్సవాలు మంగళవారం నుండి అట్టహాసంగా ప్రారంభంకానున్నాయని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదివారం ఓ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల సేవలను, త్యాగాలను కొనియాడుతూ ఈ స్మారకోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసుశాఖ సిద్ధమయ్యింది. ఈనెల 21 వ తేదీ నుండీ 31 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఈ స్మారకోత్సవాలు నిర్వహించనున్నారు.విధి నిర్వహణలో అసువులు బాసిన అమర పోలీసును గుర్తు చేసుకోవడంతో పాటు సమాజంలో పోలీసుల కీలకమైన పాత్ర, విధులు, త్యాగాలు గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యంగా ఈ స్మారకొత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.

**- జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల వివరాలు**

అక్టోబరు 21 తేదిన అమరవీరుల సంస్మరణ దినంలి. ఈ నెల 21 ఉదయం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అమర వీరుల స్థూపం వద్ద జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి వారి ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ దినం ఘనంగా నిర్వహించనున్నారు. మావోయిస్టులు,ఉగ్రవాదులు, తదితర అసాంఘిక శక్తులతో పోరాటమే గాక విధి నిర్వహణలో భాగంగా ప్రాణాలు అర్పించిన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ నివాళులు అర్పించనున్నారు. స్మృతి పరేడ్ నిర్వహించి అమరులకు శ్రద్ధాంజలి ఘటించనున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,జిల్లా ఉన్నతాధికారులు పాల్గొంటారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముఖ్యమైన జంక్షన్లు, పబ్లిక్ ప్రదేశాల్లో అమర వీరులను స్మరిస్తూ బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయనున్నారు. భారీ ఓపెన్ హౌస్ ప్రదర్శన:- 21 తేదీన జిల్లా కేంద్రంగా ఎస్పీ కార్యాలయం లోను అదేవిధంగా అక్టోబరు 22 నుంచి 31 తేదీలలో ఎచ్చెర్ల లోని పోలీసు కళ్యాణ మండపంలో పోలీసులు ఆయుధాలు,పరికరాలు, సాధనాలు మరియు సాంకేతిక ఉపకరణాలతో ఓపెన్ హౌస్ ప్రదర్శన నిర్వహించి విద్యార్థులు,ప్రజలకు అవగాహన చేయనున్నారు. అలాగే సబ్ డివిజన్/సర్కిల్ కార్యాలయాలు, పోలీసు స్టేషన్ ల స్థాయిలో కూడా ఓపెన్ హౌస్ నిర్వహణ జరుగుతుంది.

**: పోలీస్ అమరవీరుల**

స్వగ్రామల సందర్శన. :- ఈనెల 22 నుంచి 30 తేది మద్య రోజులలో జిల్లాలోని పోలీసు అమర వీరుల గ్రామాల సందర్శన...వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అమరలైన పోలీస్ సిబ్బంది త్యాగాలను స్మరిస్తూ జ్ఞాపికలను అందజేస్తారు. అమర వీరుల సేవలను వివరించడం. డిఎస్పీ స్థాయి పోలీసు అధికారులు మరియు సిబ్బంది పోలీసు అమర వీరుల గ్రామాలు/పట్టణాలు సందర్శించనున్నారు. వారు చదివిన పాఠశాలు/కళాశాలకు వెళ్లి అమరుల ఫోటోలు పెట్టి నివాళులు అర్పించేలా సూచించడం... అమర వీరుల గ్రామంలో ఏదైనా పాఠశాల లేదా రోడ్డు, తదితర అభివృద్ధి పనులకు అమరుల పేర్లు పెట్టేలా గ్రామస్తులకు సూచనలు ఇవ్వడం, పోలీసు అమర వీరుల చేసిన గొప్ప పనుల వివరించి వారి ఫోటోలకు నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించి.. వారి సేవలను కొనియాడనున్నారు. వక్తృత్వపు,వ్యాస రచన పోటీలు నిర్వహణ:- ఈనెల 24 నుంచి 27తేది మద్య రోజులలో జిల్లాలోని, అన్ని సబ్ డివిజన్ ల పరిధిలో వ్యాసరచన వక్తృత్వపు పోటీలు విద్యార్థులకు నిర్వహించనున్నారు.జిల్లాలోని వివిధ పాఠశాలు/కళాశాలల్లోని విద్యార్థులకు చర్చా వేదికలు,వ్యాస రచన,వక్తృత్వపు పోటీలు పోలీసు అధికారులు నిర్వహిస్తారు. దేశభక్తిని తెలిపే సందేశాత్మకమైన చిత్రాలు ప్రదర్శన:-. ఈనెల 22 నుంచి 30 తేది మద్య రోజులలో జిల్లాలోని మూడు సబ్ డివిజన్ లలో దేశభక్తిని తెలిపే ఓపెన్ థియేటర్ లలో సమాజ భద్రత కోసం అసాంఘిక శక్తులను అణచివేస్తూ త్యాగం, పరాక్రమాలు కనపరిచే పోలీసు దేశభక్తిని తెలిపే సందేశాత్మకమైన చిత్రాలను జిల్లా వ్యాప్తంగా ప్రదర్శింపనున్నారు. పోలీసు బ్యాండ్ షోలు :- ఈనెల 28 నుంచి 30 తేది



మద్య రోజులలో పోలీసు బ్యాండ్ షోలు, పోలీసు వాయిద్య బృందాల ప్రదర్శనలు నిర్వహించనున్నారు. పోలీసుల త్యాగాలు, పరాక్రమాలు తెలియజేసే పాటలు ఆలపించనున్నారు. స్పోర్ట్స్, మారథాన్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు. ఈ నెల 22 నుంచి 30 తేదీల మధ్య రోజులు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు విభాగంలో స్పోర్ట్స్, మారథాన్, సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. మెడికల్ /బ్లడ్ డొనేషన్ శిబిరాల నిర్వహణ:-. ఈనెల 21 నుంచి 31 తేది మద్య రోజులలో జిల్లాలోని బ్లడ్ డొనేషన్ క్యాంప్ లను అన్ని సబ్- డివిజన్లలో పోలీసుల కుటుంబాలకు మెడికల్ క్యాంప్ నిర్వహిస్తారు 28వ తారీఖున శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలొ నిర్వహిస్తారు., సెమినార్,ఉపన్యాసాలను:- 29 వ తేదీన ప్రముఖులు డీఎస్పీలు,సీఐ లు పోలీసుల త్యాగాలపై ప్రముఖ వ్యక్తుల ద్వారా సెమినార్/ఉపన్యాసాలను నిర్వహించడం జరుగుతుంది. అమర వీరుల కుటుంబ సభ్యులలో ప్రత్యేక విజయాలు సాధించిన వారికి సన్మానం:-30 తేదీన పోలీసు అమర వీరుల కుటుంబాల్లోని ప్రత్యేక విజయాలు సాధించిన వారికి సన్మానం చేయడం,వారి సేవలను ప్రశంసించనున్నారు. రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమం:-31వ తేదీన జిల్లా కేంద్రంగా "రాష్ట్రీయ ఏక్తా దివస్" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఉదయం యూనిట్ రన్, సాయంత్రం కొవ్వొత్తులను ప్రదర్శిస్తు ర్యాలీ నిర్వహించనున్నారు. ఇవే గాక పోలీసు అమర వీరుల త్యాగాలను గురించి తెలియచేస్తూ స్థానిక వార్తాపత్రిక ఎడిషన్లలో వారి చిత్రాలను ప్రచురించడం జరుగుతుంది.ఈ నెల 31వ తేదీన పోలీసు అమర వీరుల స్మారకోత్సవాలు ముగియనున్నాయి.

## మందు గుండు సామాగ్రి విక్రయాలలో జాగ్రత్తలు పాటించండి

**- నిబంధనలకు అనుగుణంగా దుకాణాలు ఏర్పాటు చేసుకోండి**

**: ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా**




**చింతపల్లి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని చింతపల్లి మండల కేంద్రంలో దీపావళి మందు గుండు సామాగ్రి విక్రయానికి సంబం ధించి నాలుగు దుకాణాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం జరిగిందని స్థానిక ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రా అన్నారు. స్థానిక సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎం వినోద్ బాబు, తహసిల్దార్ ఆనందరావు, వైద్యాధికారి డాక్టర్ రమేష్, ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రామారావు, ఎస్సై వెంకటేశ్వరరావు లతోపాటు దీపావళికి సంబంధించిన మందు గుండు సామగ్రి విక్రయించే వ్యాపారులతో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మందు గుండు సామగ్రి విక్రయాల సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా వ్యాపారాలు నిర్వహించు కోవాలని నిర్వాహకులకు ఆయన సూచించారు

## ప్రిన్సిపాల్ చలపతిరావుకి గురుబ్రహ్మ అవార్డు

**అరకులోయ, అక్టోబర్19, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వర్తిస్తున్న పట్టాసి. చలపతిరావుకి రాష్ట్రస్థాయిలో గురుబ్రహ్మ సేవ అవార్డు లభించింది. విధి నిర్వహణలో ఆయన చేసిన ఉత్తమ సేవలు గుర్తించిన మదర్ థెరిస్సా సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అవార్డు ప్రకటించి ప్రిన్సిపాల్ కు అందజేసింది.విశాఖ మహానగరంలోని ప్రెస్ క్లబ్ లో ఈ నెల 19వ తేదీ ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో గురుబ్రహ్మ రాష్ట్రస్థాయి సేవ అవార్డును మదర్ థెరిస్సా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీకృష్ణమూర్తి చేతులు మీదుగా ప్రిన్సిపాల్ అందుకున్నారు.గిరిజన ప్రాంతంలో మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తూ కళాశాలను ముందుకు నడిపిస్తుండడం పట్ల రాష్ట్రస్థాయి గురుబ్రహ్మ సేవ అవార్డుకు ఆయనను ఎంపిక చేసినట్టు ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తెలిపారు.ప్రిన్సిపాల్ చలపతిరావు తో పాటు మరో 9 మంది ఉత్తమ గురువులకు కూడా ఈ అవార్డులను అందజేశామన్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత, అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు మాట్లాడుతూ సేవా దృక్పథంతో పనిచేస్తున్న వ్యక్తులను గుర్తించి గురు బ్రహ్మ పేరిట సేవ అవార్డులు ఇవ్వడం చాలా గొప్ప విషయమన్నారు.ఇటువంటి అవార్డులు అందుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. గురుబ్రహ్మ అవార్డు బాధ్యతను మరింతగా పెంచిందన్నారు.అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్ ను కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది అభినందించారు.



## కిరండల్,కొత్తవలస లైన్లో పట్టాలపై జారిపడ్డ బండరాయి

**అనంతగిరి, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** అనంతగిరి మండలం, త్రైడా, చిమిడిపల్లి రైల్వేస్టేషన్ మధ్యలో నిన్న కురిసిన భారీ వర్షానికి భారీ బండరాయి పట్టాలపై జారిపడింది. దీంతో గూడ్స్ రైలు బండ రాయిని ఢీకొట్టడంతో ముందు భాగం దెబ్బతిని ఇంజన్ పట్టాలు తప్పింది. దీంతో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విశాఖలో కొత్తవలస కిరండల్ పాసింజర్ రైలు నిలిచిపోయింది. పాసింజర్ రైలు నిలిచిపోవడంతో అరకు వీక్షించడానికి వచ్చిన టూరిస్టులు మరియు ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. విషయం తెలుసుకున్న రైల్వే అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని బండరాయిని తొలగించి,ఇంజన్ మరమ్మత్తులు చేశారు





## జర్నలిస్టులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సిరమ్మ

- జర్నలిస్టులకు దీపావళి కానుకగా స్వీట్లు టపాసులు పంపిణీ
- జర్నలిస్టు లు సమాజ సేవకులుగా వ్యాఖ్యానించిన మజ్జి సిరమ్మ



**భీమునిపట్నం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** స్థానిక తగరపువలస ప్రెస్ క్లబ్ లో విలేకర్లుకు వైసీపీ నాయకురాలు మజ్జి. సిరమ్మ దీపావళి సందర్భంగా ఆదివారం స్వీట్లు, బాణాసంచా సామాగ్రి ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి జర్నలిస్ట్ ఆమెను పేరుతో పిలిచే విధంగా జర్నలిస్టు లకు సహాయ సహకారాలు అందిస్తామని, భీమిలి అభివృధిచెందాలంటే ఇక్కడ ప్రజలకు అందుబాటలో ఉన్న నాయకుడు కావాలని, ఆ నాయకుడు మజ్జి. శ్రీనివాసరావు అని, ఆయనతోనే భీమిలిఅభివృద్ధి అని, ,సిరిమ్మ గా భీమిలి ప్రజలు, విలేకరులు నన్ను గుర్తించారని, వారికి ఎన్నటికీ రుణపడి ఉంటానని ఆమె చెప్పారు. అనంతరం భీమిలి ఎం.పి.పి దంతులూరి వాసు రాజు మాట్లాడుతూ సిరమ్మ నిత్యం జర్నలిస్టులు కు సహాయపడాలనే అలోచన చేస్తారని, జగన్ రెండవ సారి గెలుపు జరిగితే ఈ పాటికే ప్రతి జర్నలిస్టు కు మూడుసెంట్ల ఇళ్లస్థలం మంజూరు జరిగి ఉండేదని చెప్పారు. అనంతరం ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రంగాధమరావు మాట్లాడుతూ మజ్జి శ్రీనివాసరావు కు జర్నలిస్టు లు పరంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సుత్తి శ్రీను, శివాజీ, గణపతి,సంతోష్, రోజా,భాగం లక్ష్మీ,సాక్షి శ్రీను.,బాసర.శ్రీను, బసవ కృష్ణమూర్తి, సూర్య శ్రీనివాసరావు, కిమిడి. చిరంజీవి, సిహెచ్.రాజు నాయకులు అక్కరమాని.రామనాయుడు, కరుణాకర్ రెడ్డి, జీరు.వెంకటరెడ్డి, వంశీ, పీ.చంద్రశేఖర్, చెల్లూరు.నాగేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ముజీబ్ ఖాన్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ




**అక్కయ్యపాలెం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** మాజీ శాసనసభ్యులు దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మత్స్య కార ముద్దుబిడ్డ వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశాలు మేరకు మెడికల్ కాలేజీలు మెడికల్ కళాశాలల ప్రవేటికరణ వ్యతిరేకస్తూ ప్రజలచే కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఆదివారం సాయంత్రం వన్ టౌన్ ప్రాంతం చిల్కపేట జంక్షన్ లో డోర్ టూ డోర్ 39వ వార్డు అధ్యక్షులు ముజీబ్ ఖాన్



ఆధ్వర్యంలో వార్డు స్థాయిలో మెడికల్ కాలేజీలు మెడికల్ కళాశాల ల ప్రవేటీ కరణ విధానం రద్దు కొరకు ప్రజలచే కోటి సంతకాల సేకరణ అనే కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్బంగా ముజీబ్ ఖాన్ మాట్లాడుతు విద్యార్థులు, వ్యాపారులు, స్థానికుల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సౌత్ ప్రెసిడెంట్ యాసిన్ (బాబ్జి), సత్య, చేపల అప్పలరాజు,ఆదినారాయణ, దుద్దా తాత్సరావు, రవి, చేపల అప్పారావు, ధనరాజు, రమణ, మాధురి, అది లక్ష్మి, ఈశ్వరి,సీనియర్ నాయకులు, కన్వీనర్లు,బి ఎల్ ఎ లు, కార్యకర్తలు, వై ఎస్ ఆర్ సి పి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గున్నారు.

# అభివృద్ధిని ఓరువలేని వైసీపీ నేతలు



మేజర్ న్యూస్, **విశాఖపట్నం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల తీరుపై టిడిపి జోన్ 1 మీడియా కోఆర్డినేటర్, విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గం టిడిపి ఉపాధ్యక్షులు బైరెడ్డి పోతనరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ, నాశనం చేయడమే లక్ష్యంగా జగన్ రెడ్డి బ్యాచ్ పనిచేస్తుందని మండిపడ్డారు. ప్రజలు ఎన్నికల్లో గుణపాఠం చెప్పిన వైసీపీ నేతల బుద్ధి మారకపోవడాన్ని ఒక ప్రకటనలో తప్పుపట్టారు. కోడుగుడ్డు అమర్నాథ్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకంటూ పప్పు గుత్తి తిప్పుకుంటున్న నిక్కర్ మంత్రి లోకేష్ అని వైసిపి ఎక్స్ లో పోస్ట్ చేయడంపై నిప్పులు చెరిగారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన గూగుల్ డేటా సెంటర్ తో పాటు అనేక కంపెనీలు విశాఖకు రావడాన్ని వైసిపి నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి బాటలో పయనిస్తుందని చెప్పారు. ఎందరో పారిశ్రామికవేత్తలు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెడుతున్నారని తెలిపారు. ఫలితంగా రాష్ట్రం రాబోయే రోజుల్లో పారిశ్రామిక, ఐటి రంగాల్లో ఎంతో అభివృద్ధిని సాధించడం ఉందని పోతన రెడ్డి తెలిపారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని, రాష్ట్రంలోని వ్యవస్థలను, అభివృద్ధిని నాశనం చేశారని విమర్శించారు. వైసిపి అధికారంలో ఉండగా ఆ పార్టీ మంత్రులు, నేతలు రాష్ట్ర ప్రజలను ప్రజాధనాన్ని నిలువు దోపిడీ చేశారని ఆరోపించారు. జగన్ రెడ్డి అధికారంలో ఉండగా రాష్ట్రానికి ఒక్క పరిశ్రమలు తీసుకురాక పోగా ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోయేలా చేసిన దొంగల ముఠా నాయకుల న్నారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని వైయస్ జగన్మోహన్ రెడ్డి వేలకోట్ల రూపాయలు సంపాదించిన గరుడ గట్టిన ఆర్థిక నేరస్తుడని విమర్శించారు. జైలు జీవితం గడిపిన జగన్ రెడ్డి చరిత్రను ఎక్స్ లో పెట్టి ప్రజలకు తెలియజేయాలని వైసీపీ నేతలకు సూచించారు. ప్రజలు జగన్ చరిత్ర మర్చిపోకుండా వైసీపీ నేతలు వారి అవినీతి అక్రమాలను తరచూ పోస్ట్ చేస్తూ ఉండాలని పోతన రెడ్డి అన్నారు. ఆస్తుల కోసం కన్న తల్లి, చెల్లిని రోడ్డున పడేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదని పోతనరెడ్డి గుర్తు చేశారు. వైసీపీ అధినేత జగన్ ఆ పార్టీ నేతల గురించి రోజుకి 100 చొప్పున పోస్టులు చేసిన ఏడాది పాటు చేయవచ్చునని పోతనరెడ్డి అన్నారు. వైసీపీ నేతలు తమ పార్టీ నేతలకు భంగం కలిగే విధంగా పోస్టులు పెడితే తాము కూడా పెడతామని వైసీపీ శ్రేణులను గట్టిగా హెచ్చరించారు. జగన్, ఆ పార్టీ నేతల అవినీతి, అరాచకాలపై పై బహిరంగ చర్చకు రావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు పోతనరెడ్డి సవాల్ విసిరారు.

# విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల పోస్టులు భర్తీ నిల్ !

- **ప్రైవేట్ యూనివర్సిటీలు మేలు చేసే విధంగా పీ జీ కోర్సులు అడ్మిషన్స్ లేట్**
- **ఉన్నత విద్యాశాఖ అధికార్ల నిర్వాకం**
- **ప్రభుత్వం ఉన్నత విద్యపై మార్పు తీసుకు రావాలి**
- **పలువురు ఆచార్యులు అభిప్రాయం**

**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 19 మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్శిటీల్లో అడ్మిషన్స్ సకాలంలో భర్తీ చేయక పోవడం వలన పేద విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. రాష్ట్ర వ్యాప్తంగా పీజీ కోర్సు ప్రవేశ పరీక్ష మేలో నిర్వహించారు. ఈ పరీక్ష నిర్వహించిన నాల్గు నెలలు తర్వాత పీజీ అడ్మిషన్స్ కౌన్సిలింగ్ నిర్వహించ్చారు. ఈ విధానం ఎంతవరకూ సమంజసమని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. గత పదేళ్ల ముందు రాష్ట్ర వ్యాప్తంగా పీజీ కోర్సు అడ్మిషను ఏ యూనివర్శిటీలకు ఆ యూనివర్శిటీ లు నిర్వహించి విద్యార్థులుకు సకాలంలో అడ్మిషన్స్ కల్పించేవి. ప్రస్తుతం ఆ విధానంలో గత ప్రభుత్వాలు ప్రవేశ పెట్టినప్పటికీ ఈ ప్రభుత్వం అయినా మార్పు తీసుకు రావకపోవడం వలన విద్యార్థు లు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అడ్మిషన్స్ సకాలంలో నిర్వహించక పోవడం వలన ఇప్పటికి చాల మంది విద్యార్థులు డీమ్డ్ యూనివర్శిటీలో అడిష్మన్స్ పొందడం జగింది. ఈ విధానం వలన స్టేట్ యూనివర్శిటీల్లో పోస్ట్ గ్రాడ్యూయేట్ పీ జీ కోర్సులు అంతం మాత్రమే భర్తి అయ్యాయి. పీజీ అడ్మిషన్స్ సకాలంలో ఉన్నత విద్యా శాఖ భర్తీ చేయక పోవడం వలన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులుకు నష్టం చేకూరింది. ఉన్నత చదువులు చదవలేక చాలా వరకు విద్యార్థులు చిన్న చిన్న పనులు చేసుకూంటూ సెటిల్ అయిపోతున్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచన విధానం ను ఉన్నత విద్యా శాఖ అటకెక్కించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్న సూచనలను ఉన్నత అధికార్లు తుంగలో తొక్కారు. దిళితులు ఉన్నత చదువు కు దూరం చేసేందుకు అడ్మిషన్స్ సకాలంలో నిర్వహించలేదని విమర్శలు వస్తున్నాయి. ప్రైవేటు యూని వర్శిటీలు, సంస్థలు తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం తక్కువ రేటుకే భూములు కూడా కట్టబెడుతున్న వైనం ను విద్యా వేత్తలుకు ఆంధోళన కల్గిస్తున్నాయి. విద్యార్థులు యూనివర్శిటీల్లో తగినంత లేరనే ఉద్దేసంతో పర్మినెంట్ ఆచార్యులను ప్రక్క యూనివర్శిటీలకు బదలాయింపు చేయడం కోసం సన్నద్ధం అవుతున్నాయి. ఇది ఎంత వరకు సమంజసమో ఉన్నత విద్యా శాఖ అ ధికారులు తెలియాలి. 2006 నుంచి న్యాయస్థానంలో ఆచార్యులు పోస్ట్ లు పెండింగ్ కేసులు ఉన్నాయ ని చెబుతూ ఉన్నత విద్యాశాఖ పర్మినెంట్ ఆచార్యులు భర్తీ చేయడం లేదు. ఆంధ్రప్రదేశ్ ఉన్న అ న్ని యూనివర్శిటీల్లో 90 శాతం ఫాకల్టి కాళీగా నే ఉన్నాయి. కాంట్రాక్ట్ ప్యాకల్టీతోనే రన్ చేస్తున్నారు. ప్రభుత్వం స్టేట్ యూనివర్శిటీల్లో క్వాలిటీ ఎడ్యుకేషన్ ఉండాలని చెబుతున్నాయి ని, కొంత మంది అధికార్లు నిర్లక్షం వలన యూనివర్శిటీలు కు న్యాయం జరగడం లేదనే విమర్శలు వస్తున్నాయి. స్టేట్ యూనివర్శిటీలకు ఎన్ఆర్ఐఎఫ్ ర్యాంకులు టాప్ 10 లో రావాలంటే ఎలా వస్తాయని విద వ్యావేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రా యూనివర్శిటి ఫ్యాకల్టీ 1200 ఉండేది ప్రస్తుతం 193 మంది పర్మినెంట్ ఆచార్యులు మాత్రమే ఉన్నారు. ఇప్పటికి పర్మినెంట్ ఆ చార్యులు పోస్టులు భర్తీ చేయడం లేదు. అలాగే మిగతా యూనివర్శిటీల్లో కూడా వందలాది పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది.

**వైస్ ఛాన్సలర్ కి అప్లై చేసిన వారి బయోడేటాలను ప్రభుత్వ వెబ్ సైట్ లో ఉంచాలి:**

యూనివర్శిటీలపై అవగాహన లేని వారికి కూడా వర్శిటీ వైస్ ఛాన్సలర్స్ గా నియామకం చేపడుతుంది. కనీసం సీనియర్ ఆచార్యులు బయోడెటా కూడా ఉన్నత విద్యాశాఖ గాని, ఇటు ప్రభుత్వం సరేగాని పరిశీలించక పోవడం వలన ఉన్న ప్రతిభ ఉన్న ఆచార్యులు కు కూడా వైస్ ఛాన్సలర్ నియామకంలో అన్యాయం జరుగు తుంది. వైస్ ఛాన్సలర్కు అప్లై చేసిన వారి బయోడెటాలను ఉన్న త విద్యా శాఖ వెబ్ సైట్ లో ఉంచాలని అప్పుడే ప్రజలకు తెలుస్తుందని పలువురు సీనియర్ ఆ చార్యులు తమ అభిప్రాయాల వ్యక్తం చేస్తున్నారు.

## పురాతన జోనల్ కార్యాలయాన్ని మ్యూజియంగా మార్చేందుకు వినతిపత్రం సమర్పించిన నాయకులు

### జోనల్ కార్యాలయం ఎదురుగా వాకింగ్ ట్రాక్ -పురాతన పోర్టు- గెస్ట్ హౌస్ ఆధునీకరణ,లకు వినతి



**భీమునిపట్నం, అక్టోబర్ 19, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మొదటి మున్సిపాల్టీగా మరియు భారతదేశంలో 2వ మున్సిపాల్టీగా చరిత్రపుటల్లో నిలిచియున్న భీమునిపట్నం మున్సిపల్ జోన్ నూతన కార్యాలయం ప్రక్కన ఉన్న హెరిటేజ్ గా నమోదు కాబడిన పురాతన మున్సిపల్ కార్యాలయాన్ని భీమిలి చరిత్ర తెలిపే విధంగా ఒక మ్యూజియంగా మార్పు చేయాలని భీమిలి 3వ వార్డ్ నాయకులు, మాజీ కౌన్సిలర్ గొలగాని.నరేంద్ర కుమార్ ఆదివారం శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు ,భీమిలి కమిషనర్లు కు వినతిపత్రాలు సమర్పించారు. పురాతన మున్సిపల్ కార్యాలయ విశిష్టతను తెలిపే విధంగా బోర్డును ఏర్పాటు చేసినట్లయితే భీమిలీ టౌన్ టూరిజం ప్రాతంగా అభివృద్ధి దిశలో ఉండి నిత్యం వచ్చే సందర్శకులకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని,అదేవిధంగా శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు పార్టీ కార్యాలయం ప్రక్కనుండి పురాతన మున్సిపాల్టీకి వచ్చే రహదారి మరియు నూతన జోనల్ కార్యాలయం ఎదురుగా ఉన్న రహదారి ప్రాంతం అంతా లైటింగ్ తో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చెయ్యాలని, జోనల్ కార్యాలయం ఎదురుగా ఉన్న గోస్తనీ నది కలిసే మధ్యలో హుసేను సాగర్ మాదిరిగా ఏదైనా విగ్రహన్ని లైటింగ్ తో ఏర్పాటు చేసి, పురాతన కాలంలో ఉండే విధంగా బోటు షికారును ఏర్పాటు చేసినట్లయితే సందర్శకులు పెరిగి భీమిలి ప్రాంతం టూరిజంగా మరింత అభివృద్ధి చెందుతుందని, అలాగే కొన్ని సంవత్సరాలుగా ఎంతో మంది అధకారులకు అదికారులకు అతిథి గృహంగా ఉన్నటువంటి పోర్టు గెస్ట్ హౌస్ ను కూడా ఆధునీకరించి టూరిస్టులకు వసతి గృహములు కూడా ఏర్పాటు చేసినట్లయితే బోనల్ కార్యాలయానికి ఆదాయాన్ని కూడా సమకూర్చడంతో పాటూ సందర్శకులకు కూడా ఎంతో ఉపయోగకరంగా మారుతుందని కావున పై అంశములపై అధికారులు,శాసనసభ్యులు దృష్టి పెట్టి సందర్శకులు మన ప్రాంతానికి వస్తున్నందున వారికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుని పనులు ప్రారంభించి భీమిలిని అభివృద్ధి బాటలో నడిపిస్తారని నరేంద్ర. కుమార్ వినతి పత్రం సమర్పించినట్లు ఆయన తెలిపారు.